
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 15, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు

2 లో..



# శివ పూజకు.. వేళాయె..!

- నేడు కాళేశ్వరంలో మారుమ్రోగనున్న శివనామస్మరణ
- ఆధ్యాత్మికతతో పులకరించనున్న కాళేశ్వర క్షేత్రం
- వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తుల రాక
- బందోబస్తు చర్యలు చేపట్టనున్న పోలీస్ సిబ్బంది
- భక్తులకు ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు

**మహదేవపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం తెల్లవారుజాము నుండే భక్తులు గోదావరి, ప్రాణహిత నదుల సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారి దర్శనానికి క్యూ లైన్లలో బారులు తీరారు. ఒకే పీఠంపై వెలసిన కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివార్ల దర్శనంతో క్షేత్రమంతా శివ నామస్మరణతో పులకించిపోతోంది. దేవాలయాన్ని విద్యుత్ దీపాలు, రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో నిత్య కళ్యాణం, అభిషేకాలు, విశేష అర్చనలు కొనసాగుతున్నాయి.




12వ పేజీలో...

# హస్తంను నిలబెట్టిన.. గ్రామీణ ఓటర్లు....!

- భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదుకున్న విలీన గ్రామాల ఓటర్లు
- చైర్మెన్ కాంగ్రెస్ దక్కించుకోవడంలో వారిదే ప్రముఖ పాత్ర
- విలీన గ్రామాల్లో 9 వార్డులకు గాను 7 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు
- బిఆర్ఎస్‌కు రెండు స్థానాలు కట్టబెట్టిన వైనం
- పట్టణంలో సత్తా చాటిన బిఆర్ఎస్, బిజేపి అభ్యర్థులు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:**

భూపాలపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పరం కావడంలో గ్రామీణ ఓటర్లు ముఖ్యపాత్ర పోషించారు. మునిసిపాలిటీ ఎన్నికల్లో అధికారపార్టీ గ్రామీణ ఓటర్లతో గెలవడం ఏంటి అనుకుంటే పొరబడినట్లే. నగర పంచాయితీగా ఉన్న భూపాలపల్లి వీలిన గ్రామాలను కలుపుకోని మునిసిపాలిటీగా ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి వీలిన గ్రామాల్లోని ఓటర్లు అండగా నిలిచారు. వీలిన గ్రామాల్లో 9 వార్డులుంటే 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. 2 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 30 వార్డులున్న మునిసిపాలిటీలో చైర్మెన్ సీటు కైవసం చేసుకునేంత మెజార్టీ 16 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటే



16 లో..

# మానుకోట మున్సిపాలిటి పీఠం అధికార పార్టీదే..?

## -కాంగ్రెస్ వైపు మొగ్గిన ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు..!

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చైర్మన్ పీఠంపై అధికార పార్టీ కన్నెసిందా అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తుంది.

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటిలో 36వార్డులకు గాను కాంగ్రెస్‌కు-13 రాగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపియం పార్టీ ముగ్గురు




# భూపాలపల్లి చైర్మన్ పదవికి పోటాపోటీ...?

**ఈనెల 16న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక**

**భూపాలపల్లి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ కోసం పలువురు కౌన్సిలర్‌లు పోటి పడుతున్నారు. ఈనెల 16న చైర్మన్, వైస్ చైర్మన్ పదవికి ఎన్నిక జరగనుండగా ఆశావహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులుండగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించి 13న ఫలితాలను వెల్లడించారు. అందులో 16 కాంగ్రేస్, 10 బిఆర్ఎస్, రెండు బీజేపీ, ఒకరు స్వతంత్ర్య, ఒకరు సీపీఐ నుండి గెలుపొందటం జరిగింది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రేస్ పార్టీకి పూరినత మెజార్టీ ఉండగా ఆ పదవిని ఆశిస్తున్న వారు అనేక మంది ఉన్నారు. చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు కేటాయించగా అనేక మంది పోటీ పడుతున్నారు. ప్రధానంగా సీనియర్ నాయకుడు, 2వ వార్డు కౌన్సిలర్ బుర్ర కోంరయ్య, 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్, 14వ వార్డు కౌన్సిలర్ మాకోటి శ్వేత ప్రభాకర్





పోటీ పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వైస్ చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి మంజుల మాదవరావు, 15వ వార్డు కౌన్సిలర్ అంబాల శ్రీనివాస్ ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే కాంగ్రేస్‌కు చెందిన కౌన్సిలర్‌లను క్యాంపుకు తరలించినట్లు సమాచారం. ఈనెల 16న జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు సూచనల మేరకు పార్టీ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ విప్ జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. బుర్ర కోంరయ్య భూపాలపల్లి ఎంఎల్ఏ ప్రధాన అనుచరుడుగా ఉండటంతో పాటు గత కొన్నేళ్లుగా ఆయనతో పాటే ఉండటం కొంత ప్లస్ పాయింట్‌గా మారింది. అప్పం కిషన్ వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షులుగా కొనసాగుతున్న క్రమంలో గండ్ర సత్యనారాయణరావు పిలుపు మేరకు కాంగ్రేస్ పార్టీలో చేరారు. అంతే కాకుండా ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం నిర్వహణ సైతం చూస్తున్నారు. కొత్తగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన మాకోటి శ్వేతప్రభాకర్ సైతం తనదైన శైలిలో చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## శివ పూజకు వేళాయే...

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలిరానుండడంతో కాళేశ్వరం జనసంద్రంకానుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా క్షేత్ర వెలుపల ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ పంపిణీతో పాటు దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి మహా లింగోద్భవ కాలంలో స్వామివారికి అభిషేకాలు, అనంతరం అర్ధరాత్రి వేళలో విశేష పూజలు నిర్వహించనున్నారు. నేడు మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

## గోదావరి పరివాహక ప్రాంతంలో మొసళ్ళ సంచారం

**అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై మేడ ప్రసాద్**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఐటిసి నుండి వెలువడే మురికినీరు ప్రవాహం గోదావరి పరివాహక ప్రాంతంలో మొసళ్ళు సంచారం చేస్తున్నాయని చేపలు పట్టే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మేడాప్రసాద్ సూచించారు. ఇటీవల గోదావరి పరివాహక ప్రాంతం లోని ఐటీసీ ఊరికినే ప్రవహించే ప్రాంతంలో మొసళ్ళు విరివిగా తిరుగుతున్నాయని గేదెలు కాపర్లు గేదలు తిప్పే సమయంలో బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు.

# అక్క "ఆశీస్సులు" ఎవరికి...?


**నలుగురు మహిళల మధ్య ఉత్కంఠ భరిత పోటీ**

**మంత్రి సీతక్క అదేశాలే ఫైనల్ అని సమాచారం**

**తుది నిర్ణయం కోసం ఆశావాహుల ఎదురు చూపులు**

**ఎవరికి వారే చైర్మన్ పీఠంపై ధీమా**


**బుజ్జగింపుల పర్వంలో అధికార పార్టీ నేతలు**



పావని, 4వవార్డు



నల్లెల స్వాతి, 8వవార్డు



యాసం వసంత, 3వవార్డు



చింతనిప్పు చంద్రకళ, 6వవార్డు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**

మంత్రి సీతక్క ఇలాఖాలో మున్సిపల్ ఎన్నికలలో హస్తం హావ చాటిన సంగతి తెలిసిందే. సోమవారం ములుగు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమీపిస్తున్న వేళ రాజకీయ వర్గాల్లో చైర్మన్ పీఠం ఎవరి వశం కానుందనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. బీసీ మహిళకు రిజర్వ్ అయిన ఈ పీఠం కోసం నలుగురు మహిళా కౌన్సిలర్లు తీవ్రంగా ప్రయత్నాలు కొనసాగిస్తుండగా, 'అక్క ఆశీస్సులు' ఎవరికి దక్కనున్నాయన్నదే జిల్లా కాంగ్రెస్ వర్గాల్లోనే కాకుండాప్రతిపక్ష పార్టీల్లో సైతంహాట్‌టాపిక్‌గా మారింది.

### గత సేవలకు గుర్తింపు దక్కేనా

వివిధ వార్డుల నుంచి గెలుపొందిన గుంటోజు పావని, యాసం వసంత, చింతనిప్పుల చంద్రకళ, నల్లెల్ల స్వాతి తమకు అవకాశం ఇవ్వాలని మంత్రిని కలిసినట్లు సమాచారం. కుటుంబ, రాజకీయ అను బంధాలు, గత ఎన్నికల్లో చేసిన సేవలు, ఇలా ప్రతి వర్గం తమ వాదనను బలంగా మంత్రి సీతక్క దగ్గర వినిపి స్తున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉండటంతో తుది మాట మంత్రి సీతక్కదేనని హ స్తం నేతలు భావిస్తున్నారు. దీంతో ఆశావాహులంతా మం త్రి సీతక్క నిర్ణయంపై దృష్టి పెట్టారు. సోమవారం జరి గే ఎన్నికలో అదృష్టం ఎవరిని వరిస్తుందోనన్న ఉత్క ంఠ జిల్లా రాజకీయాల్లో పెరుగుతోంది. ఈ నాలుగు వర్గా లు తమ తమ లెక్కలు వేసుకుంటూ చివరి నిమిషం వర కు రాజకీయ మంతనాలు కొనసాగించే ప్రయత్నంలో ఉన్నారు.

### గుంటోజు పావని వర్గం...

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ అనుబంధం, పాత కాంగ్రెస్ కుటుంబాల మద్దతు ఈ వర్గానికి ప్లస్‌గా చెప్పుకుంటున్నారు. సీనియర్ నాయకులు కూడా పావని వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం ఉంది. యాసం వసంత వర్గం...మంత్రికి రాజకీయంగా తొలినాళ్ల నుంచి అండగా ఉన్న నాయకత్వం తమ బలం అని ఈ వర్గం చెబుతోంది. దీర్ఘకాల అనుబంధం, కేడర్ సపోర్ట్ తమకే ఎక్కువగా ఉందని ప్రచారం చేస్తున్నారు.

### చింతనిప్పుల చంద్రకళ వర్గం...

మంత్రికి అత్యంత సన్నిహిత వర్గం మద్దతు ఉందని, నమ్మకస్తులుగా పని చేశామన్న వాదనను ముందుకు తెస్తున్నారు. వ్యక్తిగత విధేయతే ప్రధాన బలం అని అనుచరులు చెబుతున్నారు.

### నల్లెల్ల స్వాతి వర్గం...

మాజీ స్థానిక నేత నల్లెల కుమారస్వామి వారసత్వం, గత ఎన్నికల్లో చేసిన సేవలు తమకు కలిసొస్తాయని ఈ వర్గం ఆశిస్తోంది. 2018 ఎన్నికలలో నల్లెల కుమార స్వామి సీతక్క గెలుపు కోసం నాటి అధికార టిఆర్ఎస్ పార్టీ ఎత్తుగడలను చిత్తుచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశాడని పేరు ఉంది ఆ సానుభూతి, కుటుంబ గుర్తింపు తమకు ప్లస్ అవుతాయని భావిస్తున్నారు.

### అక్క గ్రీన్ సిగ్నల్ ఎవరికి...?

అధికార కాంగ్రెస్‌కు మెజారిటీ స్పష్టంగా ఉండటంతో తుది నిర్ణయం మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అయిన సీతక్క చేతుల్లోనే ఉందని అందరూ భావిస్తున్నారు. దీంతో ఆశావాహుల శిబిరాలు మరింత వేడెక్కాయి. ఎవరి వర్గం వారు తమకు అనుకూలంగా సమీకరణాలు కుదుర్చుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. గెలిచిన కౌన్సిలర్లను క్యాంపులకు తరలించారనే ప్రచారం కూడా జోరందుకుంది. ఒకవైపు సీనియర్ నేతల సిఫార్సులు, మరోవైపు నమ్మకస్తుల ఒత్తిడులు!!ఈ సమీకరణాల మధ్య అక్క ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారోనన్న ఉత్కంఠ పెరుగుతోంది. సోమవారం జరిగే ఎన్నికలో చివరి నిమిషం వరకు సస్పెన్స్ కొనసాగే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఎవరి లాబీయింగ్ బలంగా పని చేస్తుందో, ఎవరికి అక్క గ్రీన్ సిగ్నల్ ఇస్తారో అన్నది మాత్రం సస్పెన్స్‌గా మారింది. ములుగు రాజకీయాల్లో ఇప్పుడు ఒక్క మాటే వినిపిస్తోంది.."అక్క నిర్ణయమే ఫైనల్..!" అని.

# కొంపముంచిన గూగుల్ మ్యాప్..!!

**- బోల్తాపడిన ఇథనాల్ ట్యాంకర్**

**- డ్రైవర్‌కు తీవ్రగాయాలు**

**- పేలుడు భయంతో ట్రాఫిక్ మళ్లించిన పోలీసులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇథనాల్‌ను తీసుకెళ్లుతున్న ట్యాంకర్ బోల్తాపడిన సంఘటన జనగామ మండలం శామీర్‌పేట గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్లితే.... చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్ నుంచి సూర్యాపేటకు ఇథనాల్‌తో వెళ్లుతున్న ట్యాంకర్ గూగుల్ మ్యాప్ ద్వారా ప్రయాణిస్తు జనగామ



మండలం శామీర్‌పేట శివారులో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్



అలీఖాన్‌కు తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. బోల్తాపడిన ట్యాంకర్‌నుంచి ఇథనాల్ లీక్ అవుతుందన్న విషయం తెలిసిన చుట్టుపక్క ప్రజలు భయంతో బిక్కుబిక్కుమన్నారు. కాగా, ఇథనాల్‌కు మండే స్వభావం అధికంగా ఉండడంతో పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్, సీఐ పి.సత్యనారాయణరెడ్డి ఎస్ఐలు చెన్నకేశవులు పోలీసు సిబ్బందితో కలిసి ఘటన స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. ఐతే వాహనాల సైలెన్సర్లనుంచి వచ్చే మిరుగుల ద్వారా పేలుడు సంభవించే అవకాశం ఉండడంతో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించి అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. ఈసందర్భంగా జనగామ నుంచి సిద్దిపేట వైపునకు వెళ్లే వాహనాలను వడ్లకొండ మీదుగా మళ్లించారు. అలాగే సిద్దిపేట నుంచి సూర్యాపేట వైపు వెళ్లే వాహనాలను బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌వద్ద నిలిపివేశారు. ఘటన స్థలంలో ఫైర్‌ఇంజన్లతోపాటు క్రేన్లు, జేసీబీల సహాయంతో ట్యాంకర్‌ను నియంత్రణలో ఉంచుతూ అగ్నిప్రమాదం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి నిరంతరంగా శ్రమించి ఎలాంటి ప్రమాదం లేకుండా శనివారం



ఉదయం వరకు ట్యాంకర్‌లోని ఇథనాల్ మొత్తం ద్రవాన్ని సురక్షితంగా ఖాళీచేసి పూర్తిగా అదుపులోకి తీసుకవచ్చారు. కాగా, అదుపుతప్పి పడిపోయిన మిథనాల్ ట్యాంకర్‌తో ఎలాంటి ప్రమాదం సంబవించకుండా పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ సమన్వయంతో నిర్వహించిన చర్యవల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## నేరాలు-దారుణాలు

## రాష్ట్రస్థాయికి ఎంపిక



జనగామ కల్చరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో నర్మెట మండలకేంద్రానికి చెందిన బైరోస్ అవినాష్ కుమారుడు అయాన్స్ ఎస్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి కోదండరాములు చేతులు మీదుగా షీల్డ్‌తో పాటు ప్రశంసాపత్రం అందుకున్నాడు. కాగా హైదరాబాదులోని మాంటిసోరి పాఠశాలలో మూడో తరగతి విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ సందర్భంగా అయాన్స్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి బి.మాధవి విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

అనంతగిరి ఫిబ్రవరి 14 ప్రభాత వార్త:

మండలంలోని గోండ్రియాల గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. వివిధ హోదాలలో విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి అబ్బురపరిచారు. మరో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దారెల్లి నాగలక్ష్మి వేణు ప్రసంగించారు. వారు భవిష్యత్తుకు పునాదులు పాఠశాల దశనుండే అమర్చుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలు అలవాటు చేసుకోవాలని అన్నారు.

## యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



జనగామ టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

యువత, విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లోకూడా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జిల్లాస్థాయి సీఎం కప్-2025లో భాగంగా జిల్లాలో మినీ స్టేడియం, ప్రెస్టన్, సోషల్ వెల్ఫేర్, ఇతర క్రీడా ప్రదేశాలలో వాలీబాల్ కబడ్డీ, చెస్, క్యారమ్, యోగ, నెట్‌బాల్ ఫుట్‌బాల్,



బేస్ బాల్ మొదలైన 26 క్రీడావిభాగాలలో పోటీలు నిర్వహించారు. శనివారం ధర్మకంచలోని మినీ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు చదువుకుంటూ క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా కేవలం మానసిక ఉల్లాసమే కాకుండా ఉన్నత చదువులకు, ఉద్యోగాలు పొందుటకు ప్రభుత్వం క్రీడల కోటాకింద ప్రత్యేకంగా క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమపిల్లలను చదువుతోపాటుగా క్రీడలయందు కూడా పాల్గొనుటకు ప్రోత్సహించాలన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు పంపిస్థామని, అక్కడ కూడా జనగామ జిల్లా క్రీడాకారులు అత్యధికంగా పథకాలు సాధించాలని కోరారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ పథకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి, కె.కోదండరాములు, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ, జె.ఘోర్‌సింగ్, వ్యాయామ దర్శకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

నర్మెట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వైస్సొల్యూషన్స్ ప్రతినిధి జొన్నల శ్రీనివాస్ అన్నారు. నర్మెట మండలం బొమ్మకూరు ఎంపీపీఎస్ పాఠశాలకు శనివారం క్రీడా వస్తువులను అందజేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, హెచ్‌ఎం కీర్తి రమేష్, ఉపసర్పంచి శ్రావణ్, వార్డు సభ్యుడు సీతారాం, దాతలు మాలోచందర్, మాజీ సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు అంకంరాజ్ కిరణ్, కల్వల కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ నాగమణి, సిఆర్పి రవీందర్, విద్యార్థిని విద్యార్థులు ప్రజలు, పాల్గొన్నారు.

## హేమాహేమీల ఓటమి.. సిట్టింగ్‌లకు ముచ్చెమటలు

(పరకాల ప్రభాత వార్త )

పరకాల మున్సిపల్ ఎన్నికలలో ఆయా వార్డుల నుండి పోటీ చేసిన హేమాహేమీ నాయకులు, సిట్టింగ్ కౌన్సిలర్లకు ఫలితాలు ముచ్చెమటలు పట్టించాయి. ఎవరెన్ని రకాల ప్రచారాలు చేసిన తమ గెలుపుకు తిరుగులేదని ఊహించుకున్న వారంతా ఫలితాల తర్వాత ఇళ్లకు తిరుగుముఖం పట్టాల్సి వచ్చింది. వీరి ఓటమి పట్టణమంతా చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని విలీన సీతారాంపురం 8 వార్డు నుండి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి అడప రాములు గతంలో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఈసారి ఆయన గెలుపొందితే వైస్ చైర్మన్ పదవిని అందుకుంటారనే ప్రచారం జరిగింది. దాంతో ఆయన మళ్లీ అదే వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోనికి దిగారు. కానీ ఈ వార్డు ప్రజలు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి పట్టం కట్టి తమ తీర్పును వెల్లడించారు. అలాగే 17వ వార్డు నుండి పోటీ చేసిన సిట్టింగ్ కౌన్సిలర్ శనిగరం రజినీ, 20వ వార్డు నుండి పోటీ చేసిన సిట్టింగ్ కౌన్సిలర్ పాలకుర్తి గోపిలు సైతం ఈసారి ఓటమి పాలయ్యారు. 22వ వార్డు నుండి పోటీ చేసిన బీజేపీ సిట్టింగ్ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య కూడా ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. ఇక్కడి ప్రజలు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి పట్టం కట్టారు.


**PUBLIC NOTICE**

NOTICE IS HEREBY GIVEN to the public at large that the original title documents mentioned below, pertaining to the properties owned by my client, **Patri Hari Babu S/o P. Seshagiri Rao** has been stolen from his custody on **19-01-2026** from his residence 3-3-112/60P, Street No.1, Lane No.4, Sirimalle Nagar Colony, Hyderguda, Attapur, Hyderabad - 500 048.

**DESCRIPTION OF STOLEN DOCUMENTS AND PROPERTY:**

**1.** Registered Sale Deed bearing Document No. 4581/2022 dated 19-05-2022, registered in the office of the Sub-Registrar, Jangaon, relating to: All that Residential Plot bearing No. 2167 admeasuring 200 Sq. Yards in **Survey No. 739 & 769** situated at Pochannapet Village, Bachannapet Mandal, Jangaon District and **bounded by;** North: Plot No. 2166, South: Plot No. 2168, East: Plot No.2176, West: 33' Wide Road

**2.** Registered Sale Deed bearing Document No. 4538/2022 dated 19-05-2022, registered in the office of the Sub-Registrar, Jangaon, relating to: All that Residential Plot bearing No. 2168 admeasuring 200 Sq. Yards in **Survey No. 739 & 769** situated at Pochannapet Village, Bachannapet Mandal, Jangaon District and **bounded by;** North: Plot No. 2167, South: Plot No. 2169, East: Open Plot, West: 33' Wide Road

**3.** Registered Sale Deed bearing Document No. 8210/2023 dated 07-08-2023, registered in the office of the Sub-Registrar, Jangaon, relating to: All that Residential Plot in "FAIRWAY" bearing No. 175 admeasuring 450 Sq. Yards in **Survey No. 355 & 356** Part situated at Wanaparthy Village and G.P., Lingala Ghanpur Mandal, Jangaon District and **bounded by;** North: Plot No. 176, South: Plot No. 174, East: Plot No. 164, West: 33' Wide Road

**4.** Registered Sale Deed bearing Document No. 991/2024 dated 30-01-2024, registered in the office of the Sub-Registrar, Jangaon, relating to: All that Residential Plot in "FAIRWAY" bearing No. 139/1 admeasuring 450 Sq. Yards in Survey No. 351 & 357 Part situated at Wanaparthy Village and G.P., Lingala Ghanpur Mandal, Jangaon District and **bounded by;** North: Plot No. 140/1, South: Plot No. 138/1, East: Plot No. 139, West: 60' Wide Road

**5.** Registered Sale Deed bearing Document No. 1701/2025 dated 25-02-2025, registered in the office of the Sub-Registrar, Jangaon, relating to: All that Residential Plot in "FAIRWAY URBAN TREASURE" bearing No. 4601A & 4601B totally admeasuring 450 Sq. Yards in **Survey No. 507 & 511** Part situated at Wanaparthy Village and G.P., Lingala Ghanpur Mandal, Jangaon District and **bounded by;** North: 33' Wide Road, South: Plot No. 4599, East: 60' Wide Road, West: Plot No. 4600/2

A complaint/FIR has been lodged with the Rajendernagar Police Station vide **F.I.R No. 80/2026 dated 26-01-2026.**

**CAUTION**

General public is hereby cautioned not to enter into any kind of transaction with any person claiming any rights over the property by showing the original of said documents and information may be given at the address mentioned below. Any person(s), bank,

**Manish Kumar Agarwal**
Advocate
# 3-7-406/13, Sirimallenagar, Hyderguda, Attapur, Hyderabad - 500 048
M. 9848027336

Hyderabad
Dated: 14-02-2026




# కాళేశ్వరంలో వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**-భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించిన అర్చకులు, పాల్గొన్న ఈఓ మహేష్**

మహదేవపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దక్షి ణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**-ఆధ్యాత్మిక శోభతో పునీతమైన క్షేత్రం..**

ఉదయం 5:30 గంటలకు పార్వతీ సరస్వతి అమ్మవార్లకు పూర్ణాభిషేకంతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు మంగళ వాయిద్యాల నడుమ పాలపొరక కార్యక్రమం, దీపారాధన నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం,



దీక్షా వస్త్రధారణ, ఋత్విక్ వర్ణన, మృత్సం గ్రహణము కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.

**-శాస్త్రోక్తంగా దేవతా ఆరాధన..**

ఉదయం 11:00 గంటలకు దేవతా ఆరాధన, నవ కలశారాధన, నవగ్రహారాధనతో పాటు మండప దేవతా ఆరాధన నిర్వహించారు. వృషభ ధ్వజ పటాధివాసం కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య సాగింది. సాయంత్రం 4:00 గంటలకు అగ్నిప్రతిష్ఠ, రుద్రహవణము నిర్వహించగా, రాత్రి 8:00 గంటలకు స్వామివారి ఊరేగింపు, ఎదురుకోలు సేవ కార్యక్రమాలను నయనానందకరంగా నిర్వహించారు. భక్తుల కోసం స్వామి వారి ప్రసాదం 60వేల లడ్డులను ఆయారు చేస్తున్నారు. నేడు సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించనున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరౌతారని ఆలయ సిబ్బంది తెలియజేశారు. స్వామి వారి దర్శనానికి సుమారు లక్ష వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**-తక్షణ సహాయం అందజేత**

పలిమెల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకునూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిప్పనపెల్లి ఎల్లా స్వామికి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ ఆదేశాల మేరకు గ్రామ పాలన అధికారి సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 20 కిలోల బియ్యాన్ని అందజేశారు. నగదు సహాయానికి ప్రతిపాదనలు పంపారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి నగదు సహాయం అందజేయడానికి సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారని అధికారులు తెలిపారు. ఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తగిన సహాయాన్ని త్వరితగతిన అందించాలని కోరుతున్నారు.

# ప్రతాపగిరిలో రూ.8లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం

**-పనులను ప్రారంభించిన సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అడుగుపడింది. డిఎంఎఫ్‌టీ నిధుల కింద మంజూరైన రూ.8లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు ముఖ్య అతిధిగా హాజరై టెంకాయ కొట్టి జేసీబి యంత్రంతో పనులను ఔపచారికంగా ప్రారంభించారు. పనుల కాంట్రాక్టును మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్‌రావు పర్యవేక్షణలో చేపట్టనున్నారు. గ్రామ అభివృద్ధికి ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పెరుగుదలకు రూ.8లక్షల నిధులు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మాజీ ఎంపీటీసీ మహేష్ రవీందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి చూపుతున్న చొరవ అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో డ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఈ నిధులతో పనులు పూర్తి కావడం వల్ల మురుగు నీటి సమస్య తొలగి పారిశుధ్యం మెరుగుపడుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బియ్యాన రాజయ్య, వార్డు సభ్యులు జక్కుల మహేందర్, గుంటి చందుతో పాటు గ్రామస్థులు రాజబాబు, కారోబర్ మెండ మల్లేష్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాయమంతోనే ఆరోగ్యం

**-ఏఎంసీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య**

**-కాటారం యువకుడికి బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం**

**-మారపాక సాగర్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

తెలంగాణ బాడీ బిల్డర్స్ స్పోర్ట్స్ ఫిజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బెల్లంపల్లిలో నిర్వహించిన 'ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ 2026'లో కాటారం మండలానికి చెందిన యువకుడు మెరిశాడు. ఉమ్మడి నాలుగు జిల్లాల (వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్) పరిధిలో నిర్వహించిన సింగరేణి జిమ్ క్లాసిక్ పోటీల్లో కాటారం మండలకేంద్రంలోని 'హాడల్ జిమ్ సెంటర్' నుంచి మారపాక సాగర్ పాల్గొన్నారు.75 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సాగర్, బెంచ్ మెడల్ (మూడవ బహుమతి) కైవసం చేసుకున్నారు. ఈ ఘనత సాధించిన సందర్భంగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య మరియు పాలకవర్గ సభ్యులు సాగర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.."మన ఈ నాలుగు మండలాల పరిధి నుంచి మొట్టమొదటిసారిగా ఒక యువకుడు బాడీ బిల్డింగ్ విభాగంలో అవార్డు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. సాగర్ భవిష్యత్తులో అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర మరియు దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి" అని ఆకాంక్షి ంచారు. నేటి యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, ఆరోగ్యం మరియు శరీర దారుఢ్యం కోసం ప్రతిరోజూ వ్యాయామం చేయాలని ఆమె సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్‌లు శ్రీనివాస్, తిరుపతి రావు, రమేష్, ఇర్షాద్, రామకృష్ణ, సడవలి, కార్యదర్శి షరీఫ్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కాటారం మండలంలో శివాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కాటారం మండల విద్యాధికారిణీ ఐ.శ్రీదేవి విడుదల చేసిన పరిపత్రం ప్రకారం, ఫిబ్రవరి 19న జరిగే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. శివాజీ జాతీయోత్సవ కమిటీ, కాటారం వారి విన్నపం ఆధారంగా ఈ పోటీలు ఏర్పాటు చేయబడుతున్నాయని తెలిపారు. 'ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర'గా ఉంటుందన్నారు. దేశభక్తి భావాలను పెంపొందించి, మహానుభావుల చరిత్రపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. వ్యాసరచన (8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు), చిత్రలేఖనం (1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు) పోటీలు పాఠశాలల్లో మంగళవారం వరకు పూర్తి చేయాలని తెలిపారు. ఉత్తమ విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని తెలియజేశారు. ప్రతి పోటీలో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులకు 19న శివాజీ జయంతి ఉత్సవ కమిటీ బహుమతులు ప్రదానం చేస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అందరు విద్యార్థుల పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు 'ఆదర్శ' విద్యార్థుల ఎంపిక

**-అభినందించిన పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్-18 ఖోఖో పోటీల్లో జె.అభికుమార్, జె.శ్రీనందన్ అద్భుత ప్రదర్శన చేసి బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కబడ్డీ విభాగంలో పీ.అభినవ్ తన నైపుణ్యంతో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హ్యాండ్ బాల్ పోటీల్లో జె.క్రిష్ణతేజ రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులు త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ కార్తీక్‌ను పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు.

# శ్రీధర్‌ను సన్మానించిన పలువురు నాయకులు

**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

నర్సంపేట 10 వ వార్డు జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన హన్మకొండ శ్రీధర్ సిపిఎం అభ్యర్థిగా కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధించిన శ్రీధర్‌ను బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి శాలువా కప్పి శనివారం సన్మానించారు. సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు,కోరబోయిన కుమారస్వామిలతో కలిసి నర్సంపేట సిపిఎం కార్యాలయంలో జరిగిన శ్రీధర్ సన్మాన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు నిజాయితీగా ఆలోచించి ఓట్లు వేసే వాతావరణం నేడు



లేదన్నారు.ప్రజలు ఓట్లను నిజాయితీగా వేసే వీలు లేకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను మురికి కూపంగా మార్చేశారన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజలతో నిత్యం కలుపుగోలుగా ఉంటూ ప్రజల దైనందిన సమస్యలతో ఉండే నాయకులను ప్రజలు ఖచ్చితంగా గెలిపిస్తారనేదానికి శ్రీధర్ ఎన్నికే నిదర్శనం అన్నారు.ప్రజల ఓట్లతో గెలిచాకా అధికారంతో విర్రవీగుతూ బూతూలు మాట్లాడటం, బ్లాక్ మెయిల్, సెటిల్మెంట్ లు ,భూకబ్జాదారులకు కొమ్ము కాయడం ,బెదిరింపులకు పాల్పడటం రాష్ట్రంలో కొందరు ప్రజాప్రతినిధులకు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. మున్సిపాలిటిలోకి నూతనంగా అడుగు పెట్టే పాలకవర్గం హుందాతనంగా వ్యవహరించే లాగా శ్రీధర్ ఆదర్శంగా ఉండాలన్నారు.తన వార్డు మాత్రమే కాకుండా ఎక్కడ సమస్య ఉన్నా స్పందించాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులతో మర్యాదతో మెలగతూనే ఉద్యోగులతో ప్రజల సమస్యల్ని పరిష్కరింప చేయాలన్నారు.ఈ సమావేశంలో నర్సయ్య, సుమన్ , నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకలో భద్రత ఏర్పాట్లు



**నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పట్టణంలో శనివారం మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని మాదన్నపేట అంబేద్కర్ యువజన సంఘం కమిటీ శివరాత్రి వేడుకలకై శుభ్రత చేసి పలు భద్రత ఏర్పాట్లు, పలు నుత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తెల్లవారుజాము వరకు అర్చకులు పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి నిధుల నుండి శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు భక్తులు పలు గ్రామాల నుండి విచ్చేసి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతూ ఆలయ అభివృద్ధిలో ప్రతి భక్తుడు పాల్గొంటున్నట్లు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో గిరబోయిన రాజేందర్, ఆగారపు రాజీవ్ గాంధీ, కార్యదర్శి పుట్ట నవీన్, కోశాధికారి రాకేష్, సభ్యులు గణిపాక సుదర్శన్, ఆగారపు సుజయ్‌కుమార్, దూడల సురేందర్, దూడల రాజయ్య పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు మహేష్ అన్నారు. మండల కేంద్రం దుగ్గొండి హైస్కూల్‌లో శనివారం భౌతికశాస్త్రం టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టులు రాస్తే జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలన్నారు. నూతన పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. భౌతిక శాస్త్రం నూతనంగా ఏదో ఒకటి కనుగొనాలన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం జిల్లా స్థాయికి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎస్.కీర్తన, పీఎంజడ్పిహెచ్ఎస్ దుగ్గొండి హైస్కూల్ ఎం.సమన్విత జడ్పిహెచ్ఎస్ తొగర్రాయి, కే.సాయి విన్వేష్ జడ్పిహెచ్ఎస్ మల్లంపల్లి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. కాగా గెలుపొందిన విద్యార్థులను బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జుమ్మిలాల్ ప్రకాష్, రజిని, మంజుల, సరస్వతి, ఎండి.తోజోద్దిన్, కిరణ్‌కుమార్, మురహరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా శివాలయాలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు గుండ్లపహాడ్, మేడపల్లి, కొండాపూర్ గ్రామాలలో ఉన్నటువంటి శివాలయాలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్‌లు దేవాలయ ప్రాంగణంలో ఉన్నటువంటి పిచ్చిమొక్కలను తొలగించి శనివారం భక్తుల సౌకర్యార్థం చదును చేయించినట్లు వారు పేర్కొన్నారు. నల్లబెల్లి, గుండ్లపహాడ్, మేడపల్లి, కొండాపూర్ శివాలయాలలో ఆదివారం శివారాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, లింగోద్భవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ, దేవాలయాల అర్చకులు పేర్కొన్నారు.

## ఫిజికల్ సైన్స్‌ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ మేరకు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈవో బైరి సరళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఫిజికల్ సైన్స్‌లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొని జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. కాగా మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన కస్తూర్బాగురుకులం విద్యార్థిని రిత్వీక, జల్లీ పాఠశాల విద్యార్థిని హర్షిత్ సాయి, ఉప్పరపల్లి విద్యార్థిని ద్రాక్షయనిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర బాధ్యులు పిన్నింటి బాలాజీరావు, ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్లు కొండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు గొలుసు లక్ష్మయ్య, పల్లవి, దార అశోక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వనదేవతల ప్రసాదం అందజేత

**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదంతో పాటు దేవతల ప్రతిమను జాతర పూజారి దురిశెట్టి నాగరాజు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ వనదేవతల ఆశీర్వాదంతో మన ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండటంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వనదేవతలైనా సమ్మక్క సారలమ్మలను కోరినట్లు ఆయన తెలిపారు. అనంతరం పలువురికి జాతర పూజారి నాగరాజు శాలువా కప్పి ప్రసాద వితరణ చేశారు.

## ఐఐటి, నీట్ ఫౌండేషన్‌లో శ్రీఆదర్శవాణి విద్యార్థుల ప్రతిభ



**దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ఐఐటి, నీట్ ఫౌండేషన్‌లో శ్రీఆదర్శవాణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. శ్రీఆదర్శవాణి హైస్కూల్ దుగ్గొండి బ్రాంచ్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులకు డిసెంబర్ 27న నిర్వహించిన ఐఐటి, నీట్, ఎక్సమ్ లీడ్ అకాడమిక్ అడ్వైజర్ శ్యామ్‌సుందర్ దేశవ్యాప్తంగా 300 పాఠశాలల్లో ఎంఓఐ ఐఐటి, నీట్ ఎగ్జామ్స్ నిర్వహించగా శ్రీ ఆదర్శవాణి హైస్కూల్ దుగ్గొండి బ్రాంచ్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కుశాల్, అన్వేష్, బిట్టు, శ్రీ వేదలు మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు, డైరెక్టర్ కవిత బిక్షపతి, ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని విద్యార్థిని గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. 2025 2026 సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లీడ్ ఫౌండేషన్ కరికులంని విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ కవిత, బిక్షపతి, ప్రిన్సిపాల్ స్రవంతి, ఐఐటి నీట్ ఫౌండేషన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు దుస్తూల పంపిణి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు హర్యానాయక్‌తండాలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు శనివారం దుస్తూలను పంపిణి చేశారు. ప్రభుత్వం నుండి మంజూరి అయినటువంటి దుస్తూలను స్థానిక వార్డు సభ్యుడు దారావత్ సురేష్ చేతుల మీదుగా చిన్నారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వార్డు సభ్యుడిని అంగన్వాడీ టీచర్ స్వరూప ఆయా ఆగమ్మ, ఆశా కార్యకర్త చీనమ్మలు శాలువాలతో సన్మానించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన చిర్ర లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ పొదిల వసంత శోభన్ ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట స్థానిక కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మహాశివరాత్రి వేడుకలు

### పచ్చని పందిరితో కళ్యాణ శోభ






**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 14:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజకుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తజన సమూహంతో మేళ తాళాలతో ఓడవాడ నందుగల అభయాంజనేయ స్వామి ఆలయ సమీపం నుండి ఎడ్లబండ్లలో పాల పొ రకను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ఆలయంలో పచ్చని పందిరి కార్యక్రమం నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలు దీప కాంతులతో ఆలయాన్ని ఆలయ కమిటీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మ దూగూరు ప్రసాద్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఎదురుకోలు కార్యక్రమం నిర్వహించినట్లు, ఆదివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించిన అనంతరం ఉదయం 10 గంటలకు సహస్ర ఘటాభిషేకం మరియు రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడు నని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మ దూగూరు ప్రసాద్, కమిటీ సభ్యులు ఇరుస వడ్ల కిరణ్, వలస తిరుపతి, చెన్న రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, పాలకుర్తి పాపన్న ,మాజీ చైర్మన్ తాండ్ర మొండయ్య, గార పోశాలు, పోగుల లనారాయణ , బచ్చు సతీష్ ,గుంత రమేష్, వేణుగోపాల్ లహోటి, పవన్, రమణయ్య, మహిళా భక్తులు కట్కూరి రాధిక ,వెలకుర్తి శిరీష ,పుష్పలత , సాధన, సంధ్య , చెన్న రమాదేవి , రాజ్యలక్ష్మి ,బోట తిరుపతమ్మ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# చలో రామప్ప

### శంభో శంకర హర హర మహాదేవ

### శివనామ స్మరణలతో మారు మ్రోగనున్న రామప్ప దేవాలయం

### మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రామప్ప సర్వం సిద్ధం





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** నేడు మహాశివరాత్రి జాతర సందర్భంగా పాలంపేటలోని రామప్ప దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది 15 2 26 ఆదివారం రోజు నుండి 17/2/ 26 మంగళవారం వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సుప్రభాతంతో మొదలయ్యి మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు అగ్నిగుండములు, దీపోత్సవం ,మహా మంగళహారతి,తో కార్యక్రమాలు ముగుస్తాయని దేవస్థానం ఈవో బిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని రాత్రి జాగరణ సమయంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్యం, తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు, సుమారు లక్ష మంది హాజరయ్యే భక్తుల కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భక్తులకు తాగునీటి సరఫరా, వైద్య, సదుపాయంతో పాటు క్యూ లైన్, విద్యుత్ దీపాలంకరణ, తదితర ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే హనుమకొండ, పరకాల, భూపాలపల్లి, ములుగు, నుండి రామప్పకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు,

# ఎస్ ఎస్ సి పరీక్షల మెటీరియల్ పంపిణీ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, శనివారం జూని దితివి దీవీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి(శీశీది) పరీక్షల మెటీరియల్" (ప్యాడ్ లు, పెన్నులు, స్కేల్ లు రబ్బర్ లు పెన్సిల్ లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి రాధిక అధ్యక్షత వహించగా లీనివీ ప్రభాకర్ చేతులమీదుగా అందించారు. హాజరైన అసోసియేషన్ ప్రతినిధులు నరేష్ , అశోక్ కమలాకర్ శిళిగిగీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి భవితను తీర్చిదిద్దడమే మన ప్రధాన కర్తవ్యం" అనే నినాదంతో, చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే అనే లక్ష్యం తో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమంలతో పాటు గుణాత్మక విద్యాభివృద్ధి, సాధనయే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తున్నదని తెలిపారు.ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచుకొని చదువులో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని పెదవిద్యార్థులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు 100 ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించాలని కోరారు వెంకటాపూర్ మండలం లోని 5 ఉన్నత పాఠశాలలకు రీబితీజు, గిళీలీళీ రితిజూతిబీనిళి నగర్ లో కూడా ఈ పరీక్షల మెటీరియల్ ను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో లీనివీ ప్రభాకర్ తో పాటు ,జనగాం బాబురావు. ఫిరోజ్, కిరణ్,మహేష్, కిషోర్, అంబేద్కర్, తీ. వేణు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# ఆత్మ డైరెక్టర్‌గా ఇనుగాల కవిత నియామకం

### మహిళా మణులకు పెద్దపీట వేసిన రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క



**మంగపేట ఫిబ్రవరి14, ప్రభాతవార్త.** మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనతో ఏటూరునాగారం ఆత్మ డైరెక్టర్ గా ఇనుగాల కవితను నియమించారు. త్వరలో అధికారులు, మంత్రి సీతక్క సమక్షంలో చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు. ఈ సందర్బంగా ఇనుగాల కవిత మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డా ఒక సాధారణ మహిళ కార్యకర్తగా నుంచి కాంగ్రెస్ గ్రామ మహిళ కార్యదర్శి గా కొనసాగాను. ఇప్పుడు మహిళగా నా కష్టాన్ని గుర్తించి ఏటూరునాగారం ఆత్మ డైరెక్టర్ గా రాష్ట్ర మంత్రి సీతక్క నియమించిడం జరిగింది. నా నియమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి సీతక్కకి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నకి ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి అక్కకి , పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నకి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దెల నాగమణి అక్కకి, మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నకి, మండల మహిళ అధ్యక్షురాలు శానం నిర్మల అక్కకి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు జిల్లా సీనియర్ నాయకులకు, మండల సీనియర్ నాయకులకు, గ్రామ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలకు, అనుబంధ సంఘాల నాయకులకు, యువజన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**మంగపేట ఫిబ్రవరి14, ప్రభాతవార్త.**



బోడ ముత్తయ్య, గౌరమ్మ పవిత్ర జ్ఞాపకార్థం తిమ్మంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వారి మనుమలు బోడ శివయ్య, సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈసందర్భంగా గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని,యువత మంచి మార్గంలో నడవడానికి తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య,మండల నాయకులు మైప లాలయ్య, బసారికారి హరికృష్ణ, చిన్నపెల్లి నరసింహారావు, బసారికారి నాగార్జున్,దుర్గం శివప్రసాద్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూపాయలు5,000, నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూపాయలు 2,000, నగదు బహుమతి, బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుకు రూపాయలు 500 నగదు బహుమతి అందజేస్తారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు

### ఇసుక లారీలతో ట్రాఫిక్
### గల్లీల్లోకి దారి లేక ప్రజల ఆవేదన
### పట్టించుకోని అధికారులు

### హాట్ టాపిక్‌గా మారిన అక్రమ వాటర్ ప్లాంట్లు.



గోవిందరావుపేట ప్రభాతవా 163,జాతీయ రహదారి వెంట మినరల్ వాటర్ ప్లాంట్లు ఇష్టారాజ్యంగా కెమికల్స్‌తో ప్రజల ప్రాణాలపై వాటర్ వ్యాపారం ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఒక ప్లాంట్ సక్సెస్ కాగానే అదే యజమానులు బ్రాంచీల పేరుతో మరిన్ని ప్లాంట్లు ప్రారంభిస్తూ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిధిలోనే జాతీయ రహదారి పక్కపక్కనే 9కి పైగా వాటర్ ప్లాంట్లు నడుస్తుండగా, వీటికి సంబంధిత శాఖల అనుమతులు, లైసెన్సులు, నీటి నాణ్యత సర్టిఫికెట్లు ఉన్నాయా అనే ప్రశ్నలకు స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. కెమికల్స్ వాడకంపై అనుమానాలు నీటి శుద్ధి పేరుతో ఇష్టారాజ్యంగా కెమికల్స్ వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీ సమస్యలు, జీర్ణ సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తలెత్తే ముప్పు ఉందని సూచిస్తున్నారు. లారీల రాకపోకలతో ప్రజలకు నరకయాత న163 జాతీయ రహదారిపైఇసుక లారీలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు వాటర్ ప్లాంట్ల ముందు వందలాది లారీల పార్కింగ్ మరో తలనొప్పిగా మారింది. ప్లాంట్ల ముందు రోడ్లు పూర్తిగా బ్లాక్ అవుతుండటంతో లోపలి గల్లీలకు వెళ్లే దారి లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర సేవలు సైతం ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు ఎక్క? ఎటువంటి పర్మిషన్ లేకుండానే ప్లాంట్లు నడుస్తున్నాయి. అధికారులు తనిఖీలు చేయడం లేదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేది ఎవరు?” అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. సంబంధిత శాఖల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. కఠిన చర్యల డిమాండ్ జిల్లా అధికారులు, ఫుడ్ సేఫ్టీ విభాగం, కాలుష్య నియంత్రణ మండలి, పంచాయతీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని ప్లాంట్లను సీజ్ చేయాలని నీటి నాణ్యత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న ఈ నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు? పస్రాలో అక్రమ వాటర్ ప్లాంట్ల వ్యవహారం ఇప్పుడు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి చేరిన హాట్ టాపిక్‌గా మారింది.




## రోడ్డున పడ్డ పేద కుటుంబం
## పూర్తిగా కాలిపోయిన షాప్

**మంగపేట ఫిబ్రవరి 14, ప్రభాతవార్త.**



మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉదయం పాన్ షాప్ లో దేవునికి పెట్టిన దీపం అంటుకుని పాన్ డబ్బా దగ్ధమై ఆ కుటుంబం రోడ్డున పడింది. మల్లూరు మైసమ్మ సెంటర్ లో శనివారం చోటుచేసుకుంది. బాదితులు అబ్బు వెంకటేశ్వర్లు, పద్మ దంపతులు పెట్టిన తీరు అక్కడి వారిని కలసి వేసింది. కన్నీరు శనివారం ఉదయం పద్మ తాము జీవనోపాది పొందుతున్న పాన్ డబ్బా లోని స్వామికి దీపం పెట్టి పూజ చేశారు. భార్య కూలి చేసుని, భర్త డబ్బా నడుపుతూ జీవితం గడుపుతున్నారు. వెంకటేశ్వర్లను పాన్ వెళ్లిన కొద్ది సేపటికే డబ్బాలోని దీపం అంటుకుని మంటల ఎగసి పడ్డాయి. మైసమ్మ సెంటర్ లో ఉన్న కొందరు గ్రామస్తులు మంటలను గమనించి వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. అప్పటికే డబ్బాలో ఉన్న పెట్రోల్ బాటిళ్లు అంటుకోవడంతో మంటలు తీవ్రంగా ఎగసిపడ్డాయి. గ్యాస్ సిలిండర్ కూడా డబ్బాలో ఉండడంతో గ్రామస్తులు ఎక్కడ సిలిండర్ పేలుతుందోనని భయంతో దూరంగా ఉండటంతో డబ్బా మొత్తం దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు అవసరం

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు అభివృద్ధిలో మేధావులు, రచయితలు, సాహిత్యకారుల పాత్రపై తెలంగాణ గ్రంథాలయ సంఘం మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు, గౌరవ అతిథులు డాక్టర్ గోన రెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్ చేగోని, గాదె వినోద్ రెడ్డి, డా. రాజారాం సుంకరి పాల్గొన్నారు. ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ.. తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలని, గ్రామాల్లో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును విధిగా గ్రంథాలయానికి కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. డాక్టర్ గోనారెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ సహాయ సహకారాలు కావాలని, ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తేనే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయని, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ తరపున గ్రంథాలయాలకు సహకారం అందిస్తామని తెలిపారు. ఆచార్య బెల్లి యాదయ్య మాట్లాడుతూ.. ఉన్నతుల సహకారంతో స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వీధి వీధినా గ్రంథాలయాలు, కమ్యూనిటీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రంథాలయాలు నాలుగు కాలాలపాటు మనగలగాలంటే పాఠశాలల్లో, పౌర గ్రంథాలయాల్లో పాలకుల నియామకం చేపట్టాలన్నారు. డా. రవికుమార్ చేగొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం చైతన్యవంతమైనదని, ఈ ప్రాంతంలో గ్రంథాలయాలు స్వాతంత్ర్యానికి ముందు ఏర్పాటు చేయబడ్డాయని, నూతన జాతీయ విద్యా విధానం 2020 పాలసీలో చదివే అలవాటు పెంపొందింపజేయాలని, గ్రంథపాలకులు గ్రంథాలయ సేవలు అందించాలని నివేదిక తెలియజేసింది. అలాంటి గ్రంథాలయాల ఏర్పాటు సంస్కృతి ఇప్పుడు పునర్వికాసం చెందాలని కోరారు. డాక్టర్ రాజారాం మాట్లాడుతూ తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం బలోపేతం అవుతున్నదని, దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ పుస్తక పఠనాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మేరెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, డాక్టర్ దుర్గాప్రసాద్, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్, పల్లె సతీష్, డా. బేబీ కుంజ, భావన ఋషి, రచయితలు, కవులు, కళాకారులు, గ్రంథ పాలకులు, గ్రంథాలయ శాస్త్ర విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి
## రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం

### దైద రవీందర్ చేతుల మీదగా రూ.లక్ష అందజేత



**కట్టంగూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త,** మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వరికిప్పల నాగరాజు ఇటీవల మృతిచెందడంతో శనివారం టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేసిన రూపాయలు ఒక లక్ష ను నాగరాజు కుటుంబానికి బొల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను పార్టీ అన్ని వేళలా కాపాడుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, ఆయన అందజేసిన రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని నాగరాజు పిల్లల భవిష్యత్తు కు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గాదగోని రవి, మాజీ సర్పంచి జంజీరాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రవీందర్ రెడ్డి, వరికుప్పల లింగస్వామి, వరికుప్పల విక్టర్, గాదగోని లింగయ్య, చింతల అమృతారెడ్డి, గట్టిగొర్ల సైదులు, ఆకుల రమేష్, ముషం యాదగిరి, పందుల రమేష్, వెంకన్న, పులసాని సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య మనిషిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందిడి

### .ఎస్.పి శివరాంరెడ్డి

**నల్గొండ రూరల్ ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:** సమాజంలో విద్య ఒక్కటేనని అత్యంత స్థానంలో నిలబెట్టేదనీ ధనం, అధికారం కాదని నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి అన్నారు. నల్గొండ మండలం అప్పాజీపేట మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. చదువురాని మనిషి వ్యక్తిత్వం వికసించడమే కాకుండా సమాజాభివృద్ధికి బలమైన పునాది పడుతుందనీ, విద్య ఉన్నచోట అవగాహన ఉంటుందని, అవగాహన ఉన్నచోట అభివృద్ధి జరుగుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు వచ్చిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాల కోసమే కాదని మంచిని చెడును గుర్తించే వివేకాన్ని కూడా ఇస్తుందని అన్నారు. పిఆర్ఆర్ పౌండేషన్ చైర్మన్



చలం పాండురంగరావును డిఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ.. విద్యతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని విద్య మనిషిని అంధకారంలో నుంచి వెలుగు వైపు నడిపించే మార్గదర్శిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు దగ్గరగా మన అగ్రిటెక్

**వ్యవసాయ పరికరాల కూర్పుతో రాష్ట్ర వ్యాప్త సేవలు**

**గ్రామానికో వాలెంటర్ తో అగ్రిటెక్ సేవల విస్తరణ**

**దళారులు లేకుండా నేరుగా రైతులకే ఆధునిక పరికరాలు**

**కల సాకారం దిశగా అగ్రిటెక్ ప్రొడక్ట్స్ అధినేత రమేష్**

వరంగల్ సిటి ఫిబ్రవరి14 ప్రభాతవార్త





వ్యవసాయానికి ఓ చేయి సాయమై అపదలో ఉన్న రైతన్నకు అండగా నిలబడి కొత్త తరం వ్యవసాయానికి ఆజ్యం పోస్తున్నాడు. ఖండంతరాలు దాటి ఆధునిక ప్రపంచంలో పోటి పడేలా రైతన్న కోసం అగ్రిటెక్ చేరువగా విస్తారమైన సేవలందిస్తూ, ఆధునిక వ్యవసాయ పరికరాలకు ఆయనో దిక్సూచీ గా నిలిచాడు. రైతులకు లాభసాటి వ్యవసాయం సులభ తరమని చూపిస్తున్న వ్యక్తి అగ్రిటెక్ సిఈఓ పాషికంటి రమేష్.లండన్ నుండి మాతృ దేశానికి తిరిగొచ్చి రైతు లాభాల భాట పట్టాలనే తన తపన కొత్త రకం పరికరాలతో వ్యవసాయంలో ఆధునిక శకం సృష్టిస్తున్నాడు. వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడ్డా చివరికి పంట చేతికొచ్చి లాభం వస్తుందో లేదో తెలియని పరిస్థితుల్లో ఉన్నత విద్యావంతుడు, విదేశాల్లో ఉద్యోగాన్ని త్యాగం చేసి రైతుల కోసం ముందడుగు వేశాడు.ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన రమేష్,తానే ఒక వ్యవసాయదారుడిగా రైతుల కష్టాలు నేరుగా చూడడం ప్రారంభించాడు. వ్యవసాయంలో లాభ నష్టాలను బేరీజు వేసి, లాభసాటి వ్యవసాయ మార్గాలను అన్వేషించడం మొదలెట్టారు.ప్రపంచంలో పెద్ద ఉత్పత్తి వ్యవస్థ వ్యవసాయమని భావించి, సాంకేతిక, ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేశాడు. దానిలో భాగంగా మన అగ్రిటెక్ సంస్థను 2018 సంవత్సరంలో ఎనమాముల మార్కెట్ లో ఏర్పాటు చేసి ఆధునిక, సాంకేతిక వ్యవసాయం వైపు రైతులను మరల్చి వ్యవసాయ దిగుబడులలో మెలుకువలు, రైతులకు కలిగే లాభ నష్టాలను క్లుప్తంగా వివరించారు. వ్యవసాయానికి పనికి వచ్చే ప్రతి పని ముట్లు, యంత్రాలు అందిస్తు దుక్కి దున్నడానికి ట్రాక్టర్ వాటికి కావలిసిన కల్టీవేటర్, రొటివేటర్,విత్తు విత్తడానికి సీడర్,మనుషులే విత్తగలిగే మ్యానువల్ సీడర్,ఎరువులు చల్లడానికి, కలుపు తీయడానికి,చీడపీడలకు పిచికారి చేయడానికి బ్యాటరీ తైవాన్ స్ప్రేయర్స్ రైతన్నలకు ఇబ్బంది లేకుండా పోర్టబుల్ స్ప్రేయర్స్, వీడర్స్,డ్రోన్స్, డ్రం సీడర్స్,మల్చింగ్ షీట్స్, పశువుల దాణా కోసం చాఫ్ కటర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే మన అగ్రిటెక్ లో దొరకని వ్యవసాయ పనిముట్లు లేవంటే అతిశయోక్తి కాదు.

**అందుబాటులో సేవలు :** పనిముట్లు ఎలా ఉపయోగించాలో టీవీలో ఆ పరికరం యొక్క పనితీరును వివరిస్తారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్దమొత్తంలో పరికరాలను ఏర్పాటు చేసి 365రోజుల పాటు పరికరాల ప్రదర్శన నిర్వహిస్తున్న ఏకైక సంస్థ మన అగ్రిటెక్. మన అగ్రిటెక్ లో రైతన్న కొనుగోలు చేసిన



ఏ పనిముట్టుకైనా 24/7 టెక్నీషియన్ సౌకర్యం కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ చొరవ తీసుకుంటున్నారు. నాణ్యమైన పరికరాలను దళారి వ్యవస్థ లేకుండా రైతులకే నేరుగా పనిముట్లను అందించడమే అగ్రిటెక్ విజయ రహస్యం. మన అగ్రిటెక్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడమే కాకుండా ప్రతి గ్రామానికి ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేసుకొని రైతులకు సేవలందిస్తుంది.పాషికంటి రమేష్ నేతృత్వంలో మన అగ్రిటెక్ సంస్థ సేవలు అటు రాజకీయ నాయకులు, ప్రముఖులు,రైతులు కొనియాడుతూ వారి మన్ననలను పొందుతుంది. మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ ప్రజలకు మరింత సేవ చేయాలనే దృఢ నిశ్చయంతో మన అగ్రిటెక్ ఫౌండేషన్ స్థాపించారు.నేను మన అగ్రిటెక్ సంస్థను లాభాల కోసమో డబ్బుల కోసమో మొదలు పెట్టలేదు మా నాన్న ఒక రైతు ఆయన వ్యవసాయ క్షేత్రంలో చేసిన కష్టాన్ని దగ్గరుండి చూసిన వ్యక్తిని ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తే అప్పులే మిగిలేవి ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయని నేను లండన్ లో ఉన్నప్పుడు అధ్యయనం చేయడం మొదలుపెట్టాను మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన విధానాలు, పద్దతులు అవలంభించాలని గ్రహించి లండన్ లో ఉద్యోగంను వదిలి దేశానికి వచ్చి ఎందరో మేధావులు,రైతు ప్రేమికులు,అనుభవజ్ఞులైన నిపుణలతో సంప్రదించి వ్యవసాయంలో ఆధునీకరనే రైతులకు గొప్ప వరమని భావించి నా వంతుగా ఎం చేయాలని ఆలోచించి మన అగ్రిటెక్ సంస్థను స్థాపించడం జరిగిందని తన అనుభవంలో చెప్పారు.

## పోగుల ఆగయ్య నగర్ లో తాండ్ర కుమార్ నాలుగవ వర్ధంతి

**వీరి జీవితం భావితరాలకు ఆదర్శం (ఎంసిపిఐయు)**

గీసుగొండ ప్రభాతవార్త.

ఈరోజు కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతి గీసుగొండ మండలం పోగుల ఆగయ్య నగర్ లో మండల కార్యదర్శి ఖికనకం సంధ్యఖి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, మంద రవి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అమరజీవి తాండ్ర కుమార్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోనె కుమారస్వామి మాట్లాడుతూ భూ పోరాట యోధుడు ,ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన వీరి జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు



.అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు కన్నం వెంకన్న గత ప్రభుత్వాలు అనేక కేసులు పెట్టి జైలు లో నిర్బంధించిన పీడీ యాక్ట్ లు పెట్టిన అదరకుండ బెదరకుండా పేదవారికి అండగా నిలచిన వ్యక్తి తాండ్ర కుమార్ అన్నారు. హైదరాబాద్ మహానగరంలో పదిహేడు బస్తీలను నిర్మించిన భూ పోరాటయోధుడు అని వారి త్యాగం వృధా కాదని వారు చూపిన దారిలో వారి జెండాలు మోస్తూ ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు . సోషలిస్టు రాజ్యా స్థాపన కావాలంటే కమ్యూనిస్టులు ఐక్యత కావాలని ఆ దిశగా ఎన్నో ఐక్య పోరాటాలు చేయడంలో తన పాత్రను పోషించిన వ్యక్తి కుమార్ అన్నారు . మరోపక్క 93!! బహుజన ప్రజానీకానికి జీవం పోసి, భూ సమస్యలపై సుదీర్ఘకాలం పోరాటాలు చేసి రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టిన ఘనత తాండ్ర కుమార్ ది అన్నారు. నేడు వీరు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మంద రవి ,రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు ,డివిజన్ కమిటీ సభ్యులు బండి బుచ్చన్న, సోమిరెడ్డి, రవి ,మండల కమిటీ సభ్యులు చిట్టి రాజు మెట్టుపల్లి కుమారస్వామి జిట్టి అనిత , మహిళా సంఘం జిల్లా నాయకురాలు పెండ్యాల లలిత , గ్రామ పార్టీ కార్యదర్శి మాదాసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

### భౌతిక శాస్త్రంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో విజేతలు

గీసుగొండ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



వరంగల్ జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో గీసుగొండ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ భౌతిక శాస్త్రంలో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు. "బరిగల శ్రీకర్ జడ్పీహెచ్ఎస్ గీసుగొండ 24 మార్కులు పొంది ప్రదముడిగా నిలిచాడు. ద్వితీయ బహుమతి కె. నిత్యసవి జెడ్ పి హెచ్ ఎస్ గంగాదేవి పల్లి 22 మార్కులు .ఎం .సాగరిక గంగాదేవి పల్లి 20 మార్కులు పొంది తృతీయ బహుమతి పొందింది.గెలుపొందిన విద్యార్థులు చదువుతున్న పాఠశాలల విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### వ్యాధి నిరోధక టీకాలు పై అవగాహన కార్యక్రమం

వరంగల్ సిటి ఫిబ్రవరి14 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట పరిధిలోని అంగన్వాడి సెంటర్లు జక్కలొద్ది,పెరిక వాడ లలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమ ను పర్యవేక్షి ంచి అవగాహన కల్పించారు.ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ,పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతము, మెదడువాపు,న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు,తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి16 సంవత్సరాల వయసు వచ్చు వరకు,వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చూడాలని కోరారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు,బంక విరోచనాలు,రక్త విరోచనాలు,వామిటింగ్స్ జ్వరము,నిమోనియా వ్యాప్తి చెందుతాయి.వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని సూచించారు.ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని కోరారు.స్త్రీలకు ప్రతి మంగళవారం రంగసాయిపేట లో ఉచితంగా పరీక్షలు, చికిత్సలు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జయమని, విజయ అంగన్వాడి కార్యకర్త స్వరూప,ఆశ కార్యకర్తలు జయ,లక్ష్మి ృ అంగన్వాడి ఆయా రమాదేవి పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు సకల సౌకర్యాలు

**- ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పాలకుర్తి శ్రీ సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 18వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం, విద్యుత్, పోలీస్, పంచాయతీ,



ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర అధికారులతో శనివారం దేవస్థానం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీసంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భద్రత చర్యలతోపాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అలాగే వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిచేవిధంగా చూడాలని సూచించారు. బ్రహ్మోత్సవాలు జరిగే ప్రదేశాల్లో 32సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్‌శాఖ తెలుపగా అవసరమైతే అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని, పారిశుద్ధ కార్మికులకు డ్రెస్‌కోడ్‌తో పాటు దశలవారీగా విధులు కేటాయించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటుచేసి వాటి నిర్వహణకు సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు. పరిసర ప్రాంతాల్లో చెత్త బుట్టలు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. వేసవి సమీపిస్తున్నందున భక్తులకు తాగునీరు సమస్యలు ఉత్పన్నం కాకుండా భక్తులకు సరిపడా నాణ్యమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. అలాగే సమీపవాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు నిరంతరం విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన ప్రదేశాల్లో అదనపు ట్రాన్స్ఫర్లను అమర్చుకోవాలని ఆలయ పరిసరాల్లో, రహదారిలో ఎక్కడైనా విద్యుత్ వైర్లు క్రిందికి ఉంటే వాటిని సరిచేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. వైద్యసదుపాయాల్లో భాగంగా ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి వాటిలో తగినన్ని మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు నిల్వఉంచాలని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా అంబులెన్స్‌ను సిద్ధంగా పెట్టాలని సంబంధిత శాఖకు సూచించారు. తరలివచ్చే భక్తులకులడ్డు, పులిహోర ప్రసాదాలు సిద్ధంగాఉంచాలని తెలిపారు. ప్రసాదాల నాణ్యతను ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా పరీక్షించాలని తెలిపారు. భక్తులకు స్వామివారి దర్శనానికి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను, పోలీస్, పారిశుధ్యం శాఖలవారు ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటుచేసి, కంట్రోల్ రూమ్‌ల ఫోన్ నెంబర్లను భక్తులకు కనిపించే విధంగా ప్రదర్శింపచేయాలని, 24 గంటలపాటు పనిచేసే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. బ్రహ్మోత్సవాల విధులు నిర్వహించే ప్రతీఒక్కరికి గుర్తింపు



కార్డులను జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. భక్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరిచే విధంగా ఫిర్యాదుల రూమును ఏర్పాటు చేయాలని, దేవస్థానం పరిసరాలలో ఫైర్‌ఇంజన్ సిద్ధంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా ఫాగింగ్ చేయాలని, భక్తులరవాణా సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు



తెలిపారు. వృద్ధుల సౌకర్యం కోసం వీల్‌చైర్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ దేవస్థానం పరిసర ప్రాంతాల్లో క్యూలైన్లను లడ్డు తయారు చేసే రూములను పోలీస్ కంట్రోల్ రూమ్ డిఆర్డిఓ ద్వారా ఏర్పాటు చేసిన వస్తువుల విక్రయ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, డీఆర్‌డీఓ వసంత, ఏసీపి నర్సయ్య, విద్యుత్ శాఖ డిఈ సారయ్య, ఎంపీడీవో వేదవతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ నవీన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– ---

# త్రికూటాలయాన్ని సందర్శించిన పింగిలి కళాశాల విద్యార్థినిలు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

హనుమకొండలోని పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినిలు కాకతీయుల కాలంనాటి ప్రాముఖ్యత వహించిన రఘునాథపల్లి మండలం నిడిగొండలోని త్రికుటాలయాన్ని శనివారం సందర్శించారు. ప్రతీసంవత్సరం కమిషనర్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిజ్ఞాస పోటీలకు ఈ అంశాన్ని ఈ సంవత్సరానికి ఎన్నుకోవడం జరిగింది. కళాశాలలోని చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు త్రికుటాలయంలోని ప్రతిశిల్పాన్ని ఆసక్తిగా పరిశీలించారు. కాకతీయుల కాలంనాటి ఈ శిల్పాలయం ఎంతో ప్రాచీర్యం పొంది ఉండేదని, కానీ నేటి పరిస్థితి చూసినట్లయితే శిల్పాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి పురావస్తుశాఖ పర్యవేక్షణలో గ్రామస్తుల సహకారంతో విడదీసిన ఈ ఆలయాలను పునః ప్రతిష్ఠించాలని కోరారు. అదేవిధంగా త్రికూటాలయంతో పాటు




పరిసరాలలో ఉన్న శివాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. శివాలయం పక్కన జరిగిన తవ్వకంలో జైనమత శిల్పాలు బయలు పడ్డాయని తెలుసుకున్నారు. వాటిని పరిశీలించిన తదుపరి కాకతీయుల కాలంలో కన్నా ముందే చాళుక్యులకాలం నుండి ఇవి అత్యంత ప్రాచుర్యంలో ఉన్నట్లు తెలుస్తుంది. దీన్నిబట్టి ఆ కాలంలో శైవము, వైష్ణవంతోపాటు జైనమతం కూడా ఈ ప్రాంతంలో వెలిసిలినట్లు తెలుస్తోంది. ఒకరకంగా మతసామరస్య కేంద్రంగా వెలసినట్లుగా నిడిగొండ గ్రామాన్ని సందర్శించే ప్రతీవారికి అర్థమవుతుందన్నారు. వీటితోపాటు కొండపైన ఉన్న నరసింహస్వామి ఆలయాన్ని, ఆంజనేయస్వామి ఆలయాన్ని, త్రికుటాలయంలో ఉన్న కోనేరును శివాలయాన్ని వైష్ణవాలయాన్ని సూర్య భగవాను ఆలయాన్ని పరిశీలించారు. ఈ జిజ్ఞాస ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాంతాన్ని ఈ ఆలయాలను సందర్శించడం, మన పూర్వీకులు మన వారసత్వంగా అందించిన చారిత్రక సంపదను ప్రస్తుతం నిర్లక్ష్యం చేస్తున్నామని, వాటిని కాపాడుకొని భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతీపౌరునిగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, రసాయన శాస్త్ర అధ్యాపకులు ఎం.బాలరాజు, చరిత్ర అధ్యాపకురాలు జ్యోతి, విద్యార్థినిలు స్వప్న, కావేరి, పూజిత, శ్రీలత బిందుప్రియ, వైష్ణవి, సంజన, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**నర్మెట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆగాపేట సర్పంచి డాక్టర్ పగిడిపాటి రాజు కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ మన్నె రాజులు శనివారం కలిసిన ఆయన వినతి పత్రం అందజేశారు, నూతన విద్యుత్ స్తంభాలు, మిడిల్ పోల్స్ వేయడంతోపాటు విద్యుత్ దీపాల నిమిత్తం థర్డ్ వైర్ బిగించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఉప సర్పంచ్ అనిల్ కుమార్, రాజబోయిన



జాంగిర్, గౌరవమైన కళ్యాణి, రాజు, కూకట్ల శ్రీవాణి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జనగామ వార్త



## రండీ... మన వెల్ది ఆదర్శపాఠశాలలో చేరండి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాల అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. రండి.. మన వెల్ది ఆదర్శ పాఠశాలలో చేరండి" అనే నినాదంతో ఈ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ నిడిగొండ గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రత్యేకతలు, ఉన్నత విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు, క్రీడా సాంస్కృతిక అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు మోడల్ స్కూల్ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి చూపారు. ఆన్‌లైన్ దరఖాస్తు నింపడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తనను లేదా గణేష్‌ని సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందుకు సంబంధించి 9000283113 లేదా 9908667223 మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక ఉపాధ్యాయులు సహకారం అందించారు.

## నేడు స్వాగత తోరణం ప్రారంభం..



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

నూతన స్వాగత తోరణం నేడు (ఆదివారం) ప్రారంభిస్తున్నట్లు సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఈవో చిందం వంశీ తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని జనగామ – సిద్దిపేట జాతీయ రహదారి పక్కన కొడవటూరుకు వెళ్లే దారిలో దాతల సహకారంతో నిర్మించిన స్వాగత తోరణం ప్రారంభానికి సిద్ధమవుతున్నదన్నారు. సిద్దిపేటకు చెందిన కోల్ల శశిరేఖ, నారాయణరెడ్డి జ్ఞాపకార్థం దాత వల్లాద్రి చందన, రమణారెడ్డి, వారి కుమారుడు అనురాల్‌రెడ్డి, కుమార్తె అతిథిరెడ్డి సహకారంతో రూ.12లక్షలు వెచ్చించి కమాన్ నిర్మాణం పూర్తి చేశారు. ఇంతకు ముందు ఒక ద్వారం ఉండగా, ప్రస్తుతం రెండు ద్వారాలతో సుందరంగా తీర్చిదిద్ది పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినంలోపు స్వాగతతోరణం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. కమాన్ నిర్మాణానికి విరాళం అందించిన దాతలను ఆలయ ఈవో వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు అభినందించారు.

## పరుగుపందెంలో ప్రథమస్థానంలో సర్పంచ్ నీల కవిత

**జనగామ కల్చరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



వంద మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో సర్పంచ్ నీల కవిత సాధించారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్పులో మహిళా విభాగంలో వందమీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం గెలుచుకున్నా కొడవటూరు సర్పంచ్ నీల కవితను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వన్‌బాషా గోల్డ్ మెడల్ తో అభినందించారు. అలాగే షాట్‌పుట్‌లో నాలుగు కిలోల విభాగంలో మూడో స్థానం సాధించారు.

# నర్సంపేట మునిసిపల్ చైర్మన్‌గా గౌడ్‌ను నియమించాలి

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో బీసీలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని మునిసిపల్ చైర్మన్ పదవిగా నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొక్కిదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో మోకుదెబ్బ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 వేలకు పైగా గౌడ కులస్తులున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యధికముగా సర్పంచ్ లు గౌడ కులస్తులు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలవడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్ర మైన నర్సంపేట మునిసిపల్ చైర్మన్ గా గౌడ కులస్తుని నియమించడం వల్ల రాబోయే ఎం పిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతుతో మెజారిటీ స్థానాలు గెలుపుకు గౌడ సంఘం మద్దత్తు తెలుపుతుందన్నారు. ఈ నెల 16 న జరిగే నర్సంపేట మునిసిపల్ చైర్మన్ ఎన్నికలో గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులుసొల్లీ సారయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జనగాం మల్లికార్జున్ గౌడ్, పుల్లూరి కుమారస్వామి గౌడ్, పోశాల రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రల్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ ఖాతాదారుల సేవలతోపాటు రైతుల పట్ల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ స్పష్టం చేశారు. నర్సంపేట పట్టణంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ ను నూతన హంగులతో పట్టణంలోని అంగడి రోడ్డులో పూర్తిస్థాయిలో బ్రాంచ్ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ అధ్యక్షతన సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ, హైదరాబాద్ జోనల్ ముఖ్య అధికారి ధరమ్ సింగ్ నాయక్, వరంగల్ రీజినల్ ముఖ్య అధికారి కృష్ణ మోహన్, వరంగల్ జిల్లా నాబార్డు డిడిఎం టి.రవి, ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ఏఎస్ కె శర్మలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ రుణ వితరణ కార్యక్రమం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. అలాగే సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న సెంట్ అగ్రిగోల్డ్ లోన్, సెంట్ ఫుడ్ ప్రొడక్షన్ ప్లస్ రైస్ మిల్లు, సెంట్ జీఎస్టి, సెంట్ తనాఖ వ్యాపారం రుణంతోపాటు వివిధ పథకాలపై రైతులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ రకాల వ్యాపారస్తులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ఉంటూ సేవలు అందించడమే మా లక్ష్యం అని అన్నారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రైతులు సామూహికంగా సెంటు కోల్డ్ స్టోరేజ్, సెంటు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ వంటి పథకాలను వినియోగించుసుకోవాలని సూచించారు. వ్యవసాయం కోసం విద్యుత్తును ఉపయోగించుకోకుండా ప్రైమ్ మినిస్టర్ కుసుం యోజన సౌర శక్తి పథకం వలన రైతు అన్ని విధాల ఆర్థికంగా ఎదగచ్చని సూచించారు. సెంటు రైస్ మిల్లు ద్వారా అభివృద్ధి కోసం ఐదు కోట్ల నుండి 100 కోట్ల వరకు తక్కువ వడ్డీతో ఈ పథకం ప్రారంభించుకోవచ్చని సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ముంబై ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ రైతులకు సూచించి పలు పథకాలపై అవగాహన పెంచారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ కార్యాలయం అధికారులు సాంబయ్య,రాజారాం,శ్రీకాంత్, నర్సంపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ తనుశ్రీ, సిబ్బంది ఉజ్మ,మోనిక,సాదిక్, గోల్డ్ అప్రైజర్ వీరభద్రయ్యచారి తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రముఖ విద్యావేత్త ఏ.నరసింహామూర్తి అన్నారు. శనివారం జడ్పీహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రేరణ కార్యక్రమానికి మనోవిజ్ఞాన శాస్త్రవేత్త ప్రముఖ విద్యావేత్త ఏ నరసింహామూర్తి ప్రధాన సందేశకులుగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు చక్కటి దశ దిశను చక్కటి ఉదాహరణ సహితంగా ఉద్బోధించారు. ఎవరైతే చక్కటి సంస్కారాన్ని అలవర్చుకొని చదువును తన ఇష్టంగా భావించి పట్టుదలతో చదువుకుంటారో వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వివరించారు. ఎన్నో విజయగాథలను విద్యార్థుల ముందు సాక్షాత్కరింపజేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రేరణ పొందేలా తమ సందేశాన్ని అందించారు. చక్కగా చదువుకొని భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని పదో తరగతి లో అత్యున్నత మార్కులను సాధించి అమ్మానాన్నలకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు బహుమానంగా ఇవ్వాలని అన్నారు. ప్లానింగ్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్ ఏ విధంగా ఉంటే అంతే ప్రతిఫలం వస్తుందని చెబుతూ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు ఈ నలభై ఐదు రోజుల కాలంలో చేసే కృషి భవిష్యత్తు వందేళ్ల జీవితానికి వెన్నుదన్నుగా ఉంటూ భావి జీవితాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దుతుందని ఉద్బోధించారు. పదవ తరగతి పరీక్షలు అంటే భయమెందుకు నిర్భయంగా పరీక్షలు రాస్తే నిబ్బరంగా ఫలితాలు వస్తాయని వివరించారు. ప్రశాంతమైన వాతావరణం చక్కటి మార్గదర్శకత్వం ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు సారథ్యంలో జెడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాల ఉపాధ్యాయ బృందం పనిచేయడం మీకు ఒక గొప్ప వరం అని అంటూ ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. 2025-26 10వ తరగతి బ్యాచ్ గురుజాల పాఠశాలకి 100 ఫలితాలతో పాటు జిల్లా రాష్ట్ర స్థాయిలలో నిలిచే ఫలితాలను సాధించాలని అప్పుడే ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని విద్యార్థులు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అంటూ విద్యార్థిని విద్యార్థు లకు స్ఫూర్తిని కలిగించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఈ నరసింహామూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎంఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఏం రాజేష్, సిహెచ్ సంతోష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమానికి సహకారం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేతా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. చెన్నారావుపేటలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తాగునీటి సమస్యకు పరిష్కారం కోసం రూ.30,000 విలువైన వాటర్ ప్యూరిఫైయర్ ను శనివారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల విన్నపం మేరకు సమస్య పరిష్కారానికి తాము ముందుకు రావడం జరిగింది అన్నారు. పాఠశాలలో శుద్ధమైన సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే ముఖ్యం అన్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. అలాగే రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచ్, దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు



# ద్విచక్ర వాహనం బోల్తా ఒకరి మృతి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని ఖాదర్ పేట గ్రామ సమీపంలో శనివారం నెలకొంది. స్థానికుల కథన మేరకు వివరాలు ఉన్నాయి. కిలా వరంగల్ తూర్పు కరీమాబాద్‌కు చెందిన బొమ్మగాని అనిల్ అనే వ్యక్తి శుభకార్యం నిమిత్తం శుక్రవారం కొత్తగూడ మండలం పోగులపల్లి గ్రామానికి వెళ్ళాడన్నారు. కాదా ప్రస్తుతం నివాసం ఉండే తొర్రూరు పట్టణానికి అదే రాత్రి ద్విచక్ర వాహనం నుండి బయలుదేరాడన్నారు. ఈ క్రమంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి ఖాదర్‌పేట గ్రామ సమీపంలో పడిపోయాడన్నారు. శనివారం ఉదయం స్థానికులు చూసేసరికి చనిపోయి ఉన్నాడన్నారు.కాగా మృతుడి భార్య రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. అలాగే గ్రామ సభలో మనకు ప్రమాదకరంగా ఉన్నందున వానదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# లింగగిరిలో పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శనివారం పైప్‌లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు. పలుచోట్ల పైప్‌లైన్ పైప్‌లైన్ లీకేజీ కావడంతో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి సమక్షంలో మరమ్మత్తు పనులు చేయించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో గేట్‌వాల్, పైప్‌లైన్‌లను మరోసారి పరిశీలించారు. లీకేజీలను గుర్తించి ప్రాథమిక దశలోనే అరికట్టాలన్నారు. ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

# ఫిజికల్ సైన్సు టాలెంట్ టెస్ట్ ప్రారంభం

నర్సంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టును నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య శనివారం ప్రారంభించారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించిన ఎంఈఓ కొర్ర సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ ప్రతిభను గుర్తించుటకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ టాలెంట్ టెస్టులో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానం బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్. శ్రీ హర్షిత్, మోడల్ పాఠశా ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. రిషి ద్వితీయ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి. హేమంత్ , ఉన్నత పాఠశాల మోడల్ లో చదువుతున్న కే. జస్వంత్, మహేశ్వరం లోని ఉన్నత పాఠశాల కు చెందిన పి. అక్షయ లు తృతీయ స్థానాలు పొందారు. ఈ టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందగోపాల్, బచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# హస్తంను నిలబెట్టిన గ్రామీణ ఓటర్లు....!

**భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదుకున్న వీలిన గ్రామాల ఓటర్లు**

**చైర్మెన్ కాంగ్రెస్ దక్కించుకోవడంలో వారిదే ప్రముఖ పాత్ర**

**వీలిన గ్రామాల్లో 9 వార్డులకు గాను 7 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు**

**బీఆర్ఎస్‌కు రెండు స్థానాలు కట్టబెట్టిన వైనం**

**పట్టణంలో సత్తా చాటిన బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14ః

భూపాలపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పరం కావడంలో గ్రామీణ ఓటర్లు ముఖ్యపాత్ర పోషించారు. మునిసిపాలిటీ ఎన్నికల్లో అధికారపార్టీ గ్రామీణ ఓటర్లతో గెలవడం ఏంటి అనుకుంటే పోరబడినట్లే. నగర పంచాయితీగా ఉన్న భూపాలపల్లి వీలిన గ్రామాలను కలుపుకోని మునిసిపాలిటీగా ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి వీలిన గ్రామాల్లోని ఓటర్లు అండగా నిలిచారు. వీలిన గ్రామాల్లో 9 వార్డులుంటే 7 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. 2 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 30 వార్డులున్న మునిసిపాలిటీలో చైర్మెన్ సీటు కైవసం చేసుకునేంత మెజార్టీ 16 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటే అందులో 7 సీట్లు వీలిన గ్రామాల నుంచి వచ్చినవే. పట్టణ ఓటర్లు మాత్రం బీఆర్ఎస్, బీజేపీలకు జైకొట్టారు.

**కాంగ్రెస్‌కు ఆధిక్యం ఇస్తునే....**

**బీఆర్ఎస్‌ను ప్రోత్సహించారు...**

భూపాలపల్లి మునిసిపాలిటీ ఓటర్లు భిన్నమైన తీర్పును వెలువరిచారు. అధికార కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం ఇచ్చినప్పడికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి అదేస్థాయిలో సీట్లు గెలిపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన సీట్లు రాకున్న గతంలో కంటే మెరుగైన సీట్ల సంఖ్య పెంచుకుంది. 30 వార్డులున్న భూపాలపల్లి మునిసిపాలిటీలో ప్రధాన పోటి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మధ్యే జరిగింది. కాంగ్రెస్ వామపక్షాలతో పొత్తు పెట్టుకోగా బీఆర్ఎస్, బీజేపీలు సోంతంగా బరిలోకి దిగాయి. 30 వార్డులకు గాను రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మునిసిపాలిటీ ఎన్నికల్లో 16 సీట్లను గెలుచుకొని సొంతంగా పూర్తి మెజార్టీ సాధించింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ 25 సీట్లల్లో పోటికి దిగితే 6 సీట్లలో వామపక్షాలు బరిలో నిలిచాయి. బీఆర్ఎస్ 30 వార్డుల్లో అభ్యర్థులను నిలిపితే... బీజేపీ 25 వార్డుల్లో అభ్యర్థులను పోటిలో ఉంచింది. కాంగ్రెస్ పార్టీ 16 అభ్యర్థులు గెలుపొందగా, 10 స్థానాల్లో బీఆర్ఎస్, 2 స్థానాల్లో బీజేపీ, తలో స్థానంలో సిపిఐ, స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. 2020 మునిసిపాలిటీ ఎన్నికల్లో భూపాలపల్లి ఓటర్లు మునిసిపాలిటీ ఎన్నికల్లో ఏకపక్షంగా బీఆర్ఎస్‌కు పట్టం కడితే ఈ ఎన్నికల్లో ధాఫా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరిపడ మెజార్టీ ఇచ్చినప్పడికి బీఆర్ఎస్‌కు మాత్రం అదే స్థాయిలో అభ్యర్థులను గెలిపించి అధికారపార్టీకి హెచ్చరిక ఇచ్చినట్లు సందేశం పంపారు. 2020 మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కటి సీటు గెలువని కాంగ్రెస్ ఈసారి చైర్మెన్ స్థానం గెలుచుకోవడం గమనార్హం.

**కాంగ్రెస్‌ను నిలబెట్టిన వీలిన ఓటర్లు**

భూపాలపల్లి మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పడికి ఆ క్రెడిట్ పూర్తిగా వీలిన గ్రామాల్లోని ఓటర్లకే దక్కాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ ఎన్నికల్లో పట్టణ, వీలిన గ్రామాల ఓటర్లు వారి తీర్పులో స్పష్టత చూపించారు. భూపాలపల్లి మునిసిపాలిటీలో వీలీనమైన జంగేడు, కాశీంపల్లి, ఫక్కీర్‌గడ్డ, పుల్లురురామయ్యపల్లి, గండ్రపల్లి సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి, మహబూబ్‌పల్లి, కుందుర్‌పల్లి, ఆకుదారివాడ, నర్సింహారెడ్డిపల్లెల ఓటర్లు కాంగ్రెస్ వైపు నిల్చున్నారు. 2020 మునిసిపాలిటీ ఎన్నికలకు ముందే వీలిన గ్రామాలు భూపాలపల్లిలో కలిసినప్పడికి ఆయా ప్రాంతాల్లో గ్రామీణ నేపథ్యమే ఉంది. ఈ ప్రాంతాలోనే 1, 2, 3, 9, 10, 11, 12, 14, 15 వార్డులుంటే ఇందులో 1, 2, 3, 9, 10, 14, 15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే 11, 12 వార్డులను బీఆర్ఎస్ గెలుచుకుంది. వీలిన గ్రామాల్లో మొత్తం 9 వార్డులుంటే అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 7 స్థానాల్లో గెలుపొందారు. 2 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. కాంగ్రెస్ మొత్తం 16 స్థానాల్లో గెలిస్తే అందులో 7 స్థానాలు ఈ ప్రాంతాల్లో గెలిచినవే కావడం గమనార్హం. ఈ ప్రాంతాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ఉన్న ఫాలోయింగ్‌కు తోడు సంప్రదాయ కాంగ్రెస్ ఓటర్లు హస్తంకు హక్కున చేర్చుకోవడంతో ఆపార్టీకి విజయం సులభాతం అయ్యింది.

**పట్టణం కారు వైపు చూసింది.**

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మొత్తం 10 స్థానాలు గెలుచుకుంటే అందులో 8 స్థానాలు పట్టణం పరిధిలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ పొత్తులో వామపక్షలతో కలిసి 10 సాన్థాలు గెలుచుకుంటే బీఆర్ఎస్ సింగిల్ గానే ఆపార్టీలకు పోటి ఇచ్చి 8 స్థానాలు గెలువడంతో పాటు చాలా చోట్ల రెండో స్థానంలో నిలిచింది. అర్భన్ ఓటర్లు బీఆర్ఎస్ వైపు నిలవడం అధికార కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమే అని చెప్పోచ్చు. వామపక్షలతో పోత్తుపెట్టుకున్న కాంగ్రెస్‌కు 20 సీట్లు దాటకపోవడంతో అర్భన్ ఓటర్లు బీఆర్ఎస్‌ను హక్కున చేర్చుకోవడమే అనే కారణాలు వినిపిస్తున్నాయి. సింగరేణి ఓటర్ల నుంచి ఆశించిన మద్దతు కాంగ్రెస్‌కు దక్కలేదనే వాదనలు సైతం బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పట్టణంలోని వార్డుల్లో 10 సీట్లకే కాంగ్రెస్ పరిమితం కావాల్సి వచ్చింది. మరోవైపు పట్టణ ఓటర్లు బీజేపీకి సైతం ఈసారి సీట్ల సంఖ్యను పెంచారు. 2 సీట్లల్లో ఆపార్టీ అభ్యర్థులు సంపూర్ణ ఆధిక్యం కనబర్చి విజయం సాధించారు. 23 వార్డుల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి విజయం సాధించినప్పడికి అది కాంగ్రెస్ అభ్యర్థిపై కావడం ఆపార్టీకి కంటగింపుగా మారింది. అధికారపార్టీ ఫలితాలపై పూర్తి సమీక్ష నిర్వహించుకోకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో ఆపార్టీకి ఇబ్బందులే.

# చిత్రకల ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ అసాధారణ ప్రతిభ

**-చాక్‌పీస్‌లపై అద్భుతమైన శివలింగం..**

**-స్థానికుల దృష్టి సారించిన కళాశిల్పం...**

**-రజనీకాంత్ ప్రతిభను అభినందిస్తున్న స్థానికులు**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర కళాశాల చిత్రకల ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ అసాధారణ ప్రతిభ చూపారు. చాక్‌పీస్‌పై గుండు పిన్ను సహాయంతో సుమారు గంటన్నర పాటు శ్రమించి, 1.3 సెంటీమీటర్ల ఎత్తు మరియు 1.5 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న అతి చిన్న శివలింగాన్ని తయారు చేశారు. ఈ శివలింగం చూసినవారంతా ఆశ్చర్యపోతూ, ఆయన కళాప్రతిభను మెచ్చుకున్నారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఈ కళాశిల్పి, గతంలో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టించారు.



**-గత రికార్డులు: 109 శివలింగాలు, అతి చిన్న జెండా...**

ఇంతకుముందు శివరాత్రి సందర్భంగా చాక్‌పీస్‌లతో 1.5 సెంటీమీటర్ల ఎత్తు ఉన్న 109 శివలింగాలను తయారు చేసిన రజనీకాంత్, ప్రపంచంలోని అతి చిన్న జాతీయ జెండాను కూడా సృష్టించారు. ఈ జెండా క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించి, ఆయన పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చేసింది. గిరిజన బాలుర కళాశాలలో చిత్రకళలో శిక్షణ ఇచ్చే ఈ ఉపాధ్యాయుడు, తన కళాప్రతిభ ద్వారా స్థానిక యువతకు స్ఫూర్తి ప్రదానం చేస్తున్నారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈ శివలింగాన్ని ప్రదర్శించిన ఆయన, భక్తులను ఆకర్షించారు.

**-స్థానికుల దృష్టి సారించిన కళాశిల్పం...**

కాటారం మండలం లోని ఈ కళాశిల్పం స్థానికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆడెపు రజనీకాంత్ ప్రతిభను అభినందిస్తూ, మరిన్ని రికార్డులు సాధించాలని కోరుకుంటున్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## యోగాలో మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త:



మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఈరోజు జిల్లా స్థాయి లో నిర్వహించిన యోగ పోటీలలో నాగవెల్లి విగ్నేష్, రేళ్ళ సాయి వర్షిత్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. వారి కృషి, పట్టుదల మరియు గురువుల మార్గదర్శకత్వం వల్ల ప్రతిభ రాష్ట్ర స్థాయికి ఎంపికాయ్యరని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యోగ శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ,విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించడం మా పాఠశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ శ్రీ తాళ్లపెల్లి రాకేష్ గారు అన్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

భూపాలపల్లి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం గొర్లవీడు శ్రీక్రిష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా దోమల సదయ్య, ఉపాధ్యక్షులుగా మేకల కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాపాక ప్రశాంత్, కోశాధికారిగా బంగారి శంకర్, కార్యదర్శిగా బండారి సంపత్, సలహాదారులుగా నూకల బిక్షపతి, బండారి రవి, దోమల శంకర్, కొనుపుల సదయ్య, మూడెత్తుల రాజయ్య, గౌడ రాజపాల్, పిరాల దేవయ్య, మామిడి రాజకోంరు, రాపాక బిక్షపతి, గౌడ రవి ఎన్నికయ్యారు.

## ఏఎంసీ ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సేవలు

**-మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ప్రత్యేక కార్యాచరణ**

**-ఏఎంసీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ఈ ప్రాంత రైతులకు మెరుగైన సేవలు అందించడానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ప్రత్యేక కార్యాచరణ తయారు చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య తెలిపారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు, సెక్రటరీలతో కలిసి రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనుల గురించి వివరంగా చర్చించారు. సమావేశంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని గుర్తించి, వాటిని నివారించేందుకు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తీర్మానించారు. అదే విధంగా, మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం సీసీ ప్లాట్‌ఫామ్‌లు, మరుగుదొడ్లు నిర్మించాలని నిర్ణయించారు. పలువురు డైరెక్టర్ల సూచనల మేరకు అనేక ముఖ్య అంశాలపై తీర్మానాలు చేశారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి చైర్‌ఫర్సన్ తదుపరి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, పశుపోషకుల సమస్యలకు త్వరిత పరిష్కారాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తమైంది. సమావేశంలో సెక్రటరీ లా. షరీఫ్, డైరెక్టర్లు అందరూ పాల్గొన్నారు.

# నేడే మహాశివరాత్రి

**-జాతరలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు**

**-ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పి శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలో చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగాణం, పరిసర ప్రాంతాల్లో సీసీటీవి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక క్యూలైన్లు, బారికేడ్లు, స్పష్టమైన మార్గదర్శక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగిన పార్కింగ్ సందుపాయం కల్పించినట్లు తెలిపారు. మహిళలు బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నియమించామని, దొంగతనాలు, ఇతర అసాంఘిక చర్యలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి అప్రమత్తంగా పనిచేయాలని, భక్తులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. జాతర ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించి త్రాగునీరు, వైద్య సహాయం, శుభ్రత వంటి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. భక్తులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో జతరను విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అక్రమ లింక్ కెనాల్ గార్ల మండలానికి మరణశాసనం

గార్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మున్నేరు,పాలేరు లింక్ కెనాల్ ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండలానికి మరణ శాసనమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల అన్నారు. శనివారం మున్నేరు పోరు వంద నినాదాల జన హోరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ధాలుగా సాగునీటి కలను సాకారం చేయాల్సిన పాలకులు జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు నీటిని పాలేరుకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే లింక్ కెనాల్‌ను రద్దు చేసి మున్నేరు రిజర్వాయర్‌ను నిర్మించి మున్నేరు పరివాహక ప్రాంతంలోని 60వేల ఏకరాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జల దోపిడి చేసే పాలకులు ప్రజా ద్రోహులని మండిపడ్డారు. పాలకుల రాజకీయ స్వార్థం కోసం మున్నేరు పరివాహక ప్రాంతాన్ని ఎడారి చేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, జడ సత్యనారాయణ, కత్తి సత్యం, శ్రీనివాస్, వెంకన్న, రాధాకృష్ణ, సక్రు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, రమేష్, రాజుయాదవ్, జానీ, మాన్య, శ్రీనివాస్, కొండల్‌రావు, వెంకట్, చంద్రశేఖర్, రమేష్, ఉపేందర్, వినయ్, చంటి, హరి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



ఐఎఫ్‌టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను మార్చి 1న కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించే సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మధార్, సహాయ కార్యదర్శి రాంసింగ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐఎఫ్‌టియు ఏర్పడి 50సంవత్సరాలు అవుతుందని దేశంలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దుచేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు భద్రతతో కూడిన చట్టాలు చేయాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్మంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మూతి రాంబాబు, దుర్గాప్రసాద్, మౌలాన, హుస్సేన్, చిన్న మౌలాన, ఇమామ్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ వెంకటేశ్వర్లు భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. సర్పంచ్ వెంట నాయిని శ్రీనివాస్‌రెడ్డి, నందగిరి భద్రయ్య, సుమన్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

**-పిలుపునిచ్చిన శివాజీ కమిటీ సభ్యులు**

కాటారం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని శివాజీ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ నెల 19వ తేదీన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కాటారం మండలకేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ..ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప వీరుడు, సంవర్ధమంతమైన పాలకుడు అని, ప్రజల సంక్షేమాన్ని కోరుకునేవారని తెలిపారు. శివాజీ ధైర్యం, తెలివితేటలు, నైపుణ్యం కలిగినవారని, మహిళల పట్ల గౌరవం చూపేవారని ఆయన పేర్కొన్నారు. కాటారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కాగా శనివారం ఉదయం కాటారం సర్పంచ్ పంతకాని సడవలిని ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. అలాగే ఆదర్శనగర్ కాలనీ, శ్రీపాద కాలనీ, గణేష్ నగర్ కాలనీ వాసులను కూడా పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవాలి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కమిటీ సభ్యులు కొట్టే శంకరయ్య, పవిత్రం శ్రీనివాస్, ఉన్నం అంజయ్య, చీమల రాజు, గోనె మహేష్, మారగోని సంతోష్, కొట్టే సతీష్, పసుల సందీప్, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో చందన హోమియో క్లినిక్ ప్రారంభం


బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో మొదటిసారిగా బయ్యారం వీరన్న స్వగృహంలో చందన హోమియో క్లినిక్‌ని శనివారం వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, వేం యాకుబ్ రెడ్డి, లింగరాజు, రామగిరి బిక్షం, వెంకటరెడ్డి, వీరారెడ్డి, సంపత్‌యాదవ్, భూషయ్యలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హోమియోపతి అనేది గొప్ప వైద్య విధానం అని పేదవారు, కార్మికులు తక్కువ ఖర్చుతో విలువైన వైద్యాన్ని పొందవచ్చున్నారు. బయ్యారంలో మొదటిసారిగా హోమియె వైద్య సేవలు ప్రారంభించడం సంతోషకరం అన్నారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా శాస్త్రీయమైన వైద్య విధానం హోమియెపతి అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని అందరు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ చందా వినయ్, సంపత్‌యాదవ్, వీరన్న, చంటి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సిపిఎం సానుభూతి పరుడు మృతి

గార్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నెపల్లి సుబ్బారావు సొదరుడు, సీనియర్ నాయకులు, సానుభూతి పరుడు మన్నెపల్లి పూర్ణచంద్రారావు(70)గుండెపోటుతో శనివారం ఖమ్మంలోని ఆయన నివాసంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మన్నెపల్లి సుబ్బారావు, బివివికె మేనేజర్ శ్రీనివాసరావు, వీరభద్రం, వీరబాబు, నాగేశ్వరరావు, నాయకులు ఈశ్వర్‌లింగం, గోవింద్, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్థులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు : సర్పంచ్ పులి వెంకన్న

నెల్లికుదురు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నెల్లికుదురులో మొదటి ప్రాధాన్యతగా పారిశుద్ధ్య పనులను గుర్తించి ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపడుతున్నట్లు స్థానిక సర్పంచ్ పులి వెంకన్న తెలిపారు. శనివారం గ్రామంలోని 11,12 వార్డుల్లోని



సైడ్‌కాలువల్లోని చెత్త,చెదారం వంటి పేరుకుపోయిన మట్టిని తొలగిస్తూ కాలువలను శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...తాము సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రోజునుండి గ్రామంలో వీధిలైట్లు,సైడ్‌కాలువలపై గతంలో నిర్మించిన కల్వర్టులు శిథిలమై సైడ్‌కాలువల్లో కూలిపోయి,నీటికి ఆటంకం కలుగుతున్న నైద్యంలో తక్షణమే పాత కల్వర్టుల స్థానంలో నూతనంగా కల్వర్టుల ఏర్పాటు,సైడ్ కాలువలను శుభ్రం చేయించడం వంటి పారిశుద్ధ్య పనులు చేయడంతో నేడు కాలువల ద్వారా నీరు సులభంగా ఏలాంటి ఆటంకం లేకుండా బయటికి వెళ్ళిపోతున్నాయన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సైడ్ కాలువలు శుభ్రం చేసిన తరువాత దోమల బెడదలేకుండా,ఫాగింగ్ చేయించడంతోపాటు బ్లీచింగ్ చేయిస్తూ,ఎల్లవేళల గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకుపోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు బండి యాకయ్య,గ్రామపంచాయతీ కారోబార్ రవి,వార్డు ప్రజలు వరిపెల్లి లక్ష్మయ్య పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవితంలో వెలుగులు నింపడానికే నేత్రదానం

### నేత్ర నిధికి నేత్రదానం

నెల్లికుదురు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన గుంటూరు సుశీలమ్మ మృతి చెందటంతో మానవసేవయే మాధవ సేవగా బావించిన కుటుంబ సభ్యులు మృతురాలు నేత్రాలను ఖమ్మంలోని నేత్రనిధికి శనివారం ధానం



చేసినట్లు మృతురాలు కుమారులు గుంటూరు శ్రీనివాస్,మురళి,ఉమా మహేశ్వర్,రమేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ....నేత్రదానంతో అందత్వం ఉన్న మరోకరి జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప కార్యక్రమంగా తాము బావిస్తున్నామని,బతికి ఉండి మరోకరి సహాయం చేయడం కంటే,మరణించినప్పటికీ నేత్రాలను ధానం చేసి మరోకరి చీకటి జీవితాల్లో వెలుగునింపడం మహోన్నత పుణ్య కార్యక్రమం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లికొండ చైతన్యనాగరాజు,గ్రామస్తులు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు,నల్లాని పాపారావు,ఉపుందర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు మహా శివరాత్రి ఉత్సవాలుఘనంగా ఏర్పాట్లు చేసిన భక్తులు, పాలక మండలి

ఇనుగుర్తి, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:

ధరణిపై ఆ పరమశివుడు కొలువుదీరిన మహిమాన్విత క్షేత్రం.. ఇనుగుర్తిలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినం వేళ ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లుతోంది. లోకకల్యాణార్థం పార్వతీ పరమేశ్వరులకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆదివారం జరగనున్న ఈ వేడుకల కోసం భక్తులు



భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇప్పటికే ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, సుగంధ భరిత పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ అర్చకులు దక్షిణామూర్తి మాట్లాడుతూ.. గణపతి పూజ, శివసంకల్పం, చండీశ్వర పూజ, కంకణధారణ.అఖండ దీపారాధన, వాస్తు పూజ, వాస్తు హోమం వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నాం. తెల్లవారుజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష బిల్వార్చనలు. అర్ధరాత్రి అత్యంత పవిత్రమైన లింగోద్భవ కాలపు మహా పూజలు వైభవంగా జరగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో విధుల్లో నిమగ్నమయ్యారు. శివనామ స్మరణతో ఇనుగుర్తి పరిసరాలు కైలాసాన్ని తలపిస్తుండగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పునీతులు కావాలని అర్చకులు కోరారు.

## ధర్మసాగర్ లో పుల్వామా బ్లాక్ డే కొవ్వొత్తుల ర్యాలీ

ధర్మసాగర్ ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త )

2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా వద్ద సి ఆర్ పి ఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిలో 40 మంది వీరమరణం పొందారు. ఈ దాడికి పాకిస్తాన్ కు చెందిన జై శె మహమ్మద్ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించింది. ఆ రోజు వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ ఫిబ్రవరి 14 తేదీన భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో బ్లాక్ డేగా పాటిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రం లో ధర్మసాగర్ కు చెందిన యువ నాయకుడు బొడ్డు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వత్తుల ర్యాలీ ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణ నుండి ధర్మసాగర్ సెంటర్లోని అమరవీరుల స్తూపం వరకు నిర్వహించారు. వీరమరణం పొందిన సి ఆర్ పి ఎఫ్ జవాన్లకు అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా విజయ్ శ్రీరాముల వార్త రిపోర్టర్ పొలుమారి ప్రఫుల్ల కుమార్ బొడ్డు రఘు ప్రసాద్ కొట్టే భాను చందర్ మేకల సాంబ రాజు బెల్లం ప్రేమ్ కుమార్ కొలిపాక లవన్ నక్క శ్రీను కొంతం సురేష్ చట్లరాజు బొడ్డు కౌశిక్ బొడ్డు వివేక్ బొడ్డు భార్గవి బొడ్డు రాజు మాచెర్ల చిరంజీవి కేశపాక సురేష్ సందెల సునీల్ నక్క అఖిల్ కొలిపాక రాంకీ గాజ నరేష్ ఆవుల రాజు ఆవుల నరేష్ తూముల అఖిల్ రొండి సాంబరాజు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

తొర్రూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి దుహదపడతాయని అలాగే ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు సులభతరమవుతాయని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని సేవాలాల్ శోభాయాత్ర కమిటీ కన్వీనర్ మాలోతు సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా



స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలను క్రీడలను ఎంఈఓ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల నుంచి 40 జట్లు పాల్గొన్నాయి. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. విద్యా,క్రీడా ప్రమాణాలు పెంపొందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, గిరిజన సామాజికవేత్త జాటోత్ సాయి కృష్ణ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.యాదగిరి నాయక్,గిరిజన ,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పిడి ప్రవీణ్ రెడ్డి,ఎం సిపిఐయు పార్టీ జిల్లా నాయకులు అరుణ్ నాయక్,టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్,సేవాలాల్ సేన జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్,గిరిజన సంఘం యూత్ నాయకులు బాలాజీ,సంతోష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ పదవికి బండి శ్రీధర్ ?

(పరకాల ప్రభాత వార్త )

అనూహ్య పరిణామాల్లో 16వ వార్డు టిక్కెట్ తెచ్చుకుని నరాలు తెగే ఉత్కంఠ నడుమ కౌన్సిలర్ గా గెలుపొందిన బండి శ్రీధర్ పేరు వైస్ చైర్మన్ పదవికి వినిపిస్తోంది. 16వ వార్డులో శ్రీధర్ పెద్ద నాన్న కొడుకు బండి సారంగపాణి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడంతో అన్నాదమ్ముల్లో ఎవరు గెలుస్తారోనని పట్టణం లో ఆసక్తికర చర్చ జరిగింది. గెలుపుపై పలువురు బెట్టింగ్ లు కూడా పెట్టుకున్నారు. ఉత్కంఠ పోరులో చివరకు తన అన్న సారంగపాణిపై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ 152ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకునిగా, గతంలో పరకాల ఎంపిటిసిగా, రెండుసార్లు కౌన్సిలర్ గా గెలిచిన సారంగపాణి ని ఓడించి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దృష్టిలో పడ్డ బండి శ్రీధర్ కు వైస్ చైర్మన్ పదవి కట్టబెడితే ముదిరాజ్ వర్గంలో పార్టీ మరింత పట్టు సాధించే అవకాశాలు లేకపోలేదన్న చర్చ జరుగుతున్నది.



# గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మారుమోగుతున్న వేదమంత్ర ఘోష ..
### కొనసాగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు..
### నేడు శివపార్వతుల కళ్యాణం

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గూడూరులోని సనాతన శివాలయంలో మూడు రోజుల ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పూజారుల వేదమంత్ర ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగుతున్నది. పట్టణంలోని ప్రధాన వీధుల్లో మైకులను ఏర్పాటు చేసిన క్రమంలో మంత్రోచ్ఛరణల ప్రతిధ్వనితో ఆధ్యాత్మిక సందడి నెలకొంటున్నది. రెండు రోజులుగా ప్రతినిత్యం వేకువజాము నుండి స్వామివారి సుప్రభాత సేవతో అర్చకులు కార్యక్రమాలను ప్రారంభిస్తుండగా భక్తులు పాల్గొని హోమాలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 13 నుండి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా రెండవ రోజైన శనివారం కూడా ఈ తంతు వైభవంగా కొనసాగింది.





సుప్రభాత సేవ అనంతరం శివాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలోని నవగ్రహ మండపం వద్ద నవగ్రహ పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం యాగశాలలో చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం వేళ కూడా ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు... నేడు శివపార్వతుల కళ్యాణం :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 15న శివాలయ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆరోజు వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకొని శివపార్వతులను దర్శించుకోనున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆ రోజంతా భక్తుల సర్వదర్శనం ఒకవైపు కొనసాగుతుండగానే మరోవైపు ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలు అభిషేకాలు నిర్వహించనున్నారు. ఆరోజు సాయంత్రం లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎదురుకోలు కార్యక్రమం నిర్వహించి ఆ తరువాత శివాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఈ వేడుక తర్వాత వీరభద్ర పెద్దరిక, లింగోద్భవ రుద్రాభిషేకాలతో అర్ధరాత్రి వరకు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత ఉదయం వరకు భక్తుల జాగరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కళ్యాణోత్సవ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*కొత్తగూడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు



వివిధ ఆటలు పోటీలు నిర్వహించి, విద్య బోధన ను విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్ర పోషించి సబ్జెక్టులపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడంతో ఆట్టి ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎం రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు రెండు పెన్నులతో పాటు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన రవీందర్ రెడ్డి కి ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆదిలక్ష్మి , బుర్క నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠం దక్కేదెవరికో పావులు కదుపుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

*కేసముద్రం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

నూతనంగా ఏర్పాటైన కేసముద్రం మున్సిపాలిటీలో తొలి పాలకవర్గ ఎన్నిక పూర్తయింది. అందరి చూపు ఇప్పుడు చైర్మన్ పీఠం వైపే నిలిచింది. మునిసిపాలిటీ లోని 16 వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు చేరి సమానంగా వార్డులు దక్కించుకోవడంతో హంగ్ ఏర్పడింది. కాంగ్రెస్ 8, బిఆర్ ఎస్ 8 సీట్లు గెలుచుకోవడంతో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఈ మున్సిపాలిటీ చైర్మన్ స్థానం ఎస్టి మహిళకు రిజర్వు కాగా ఆ పీఠం దక్కించుకునే దిశగా అధికార పార్టీ పట్టు సాధిస్తుందా లేక బి ఆర్ ఎస్ పట్టు సాధిస్తుంద అనే చర్చలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి. ఎవరికివారు తమ పార్టీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## చోరీకి పాల్పడిన అనుమానితుల ఫోటోలు విడుదల

*ధర్మసాగర్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల పరిధిలోని కరుణాపురం గ్రామ చర్చిలో ప్రార్థనలు ముగించుకొని బయటకు వస్తున్న సమయంలో హనుమకొండ భీమారం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ మెడలోని పుస్తెలతాడు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ధర్మసాగర్ పోలీసులు, సీసీటీవీ దృశ్యాలు మరియు సాంకేతిక ఆధారాల ఆధారంగా ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు మహిళలను అనుమానితులుగా గుర్తించారు. వారి ఫోటోలను ప్రజల సహకారం కోసం విడుదల చేసినట్లు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు తెలిపారు. ఈ ఇద్దరు మహిళలను ఎవరైనా గుర్తించినట్లయితే లేదా వారి గురించి సమాచారం తెలిసినట్లయితే 8712685127 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి



చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## పాఠశాలల్లో స్వయంపాలన వేడుకలు

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్య పురం హైస్కూల్లో, అదే ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు . ఈ రెండు పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించి ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందాన్ని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు గానే కాకుండా విద్యాశాఖ వివిధ స్థాయిల అధికారులుగా కూడా విద్యార్థులు ప్రత్యేక వేషధారణలతో తమ పాత్రలను పోషించారు. స్వయం పాలన దినోత్సవాల్లో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హైస్కూల్లో హెచ్ఎం రవికుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేయగా ప్రాథమిక పాఠశాలలో కూడా హెచ్ఎం బహుమతులు అందజేశారు.



## ప్రశాంతంగా స్రటోవా ఎన్నికలునూతన అధ్యక్షులుగా పబ్బ వేణు కుమార్

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హన్మకొండ నక్కలగుట్టలోని సాయి రామ్ టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శనివారం స్రటోవా అధ్యక్షులు వేముల సదానందం నేత అధ్యక్షతన జరిగాయి. నూతన



అధ్యక్షులుగా పబ్బ వేణు కుమార్, ప్రధాన కార్యదర్శిగా కలకోట వెంకటేశ్వర్ రావు, కోశాధికారిగా చుంచు ఐలయ్య , ఉపాధ్యక్షులుగా శ్రీమతి దార్లపాటి సునిత, సహాయ కార్యదర్శిగా బాసాని ఉమాదేవి, కార్యవర్గ సభ్యులుగా దిగువ స్వర్ణలత, గంకిడి రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులుగా పూర్వ అధ్యక్షులు వేముల సదానందం నేతలు ఏకగ్రీవకంగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం తక్షణమే అమల్లోకి వచ్చినట్లుగా ఎన్నికల నిర్వహణ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన వేముల సదానందం నేత ప్రకటించారు. అనంతరం ప్రస్తుత అధ్యక్షులు వేముల సదానందం నేత నూతన అధ్యక్షులు పబ్బ వేణు కుమార్ కు బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది. తమ కార్యవర్గానికి గత నాలుగు సంవత్సరాలుగా సహకరించిన సాయి రామ్ టవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు వేముల సదానందం నేత ధన్యవాదాలు తెలిపారు.

## మహాశివరాత్రి కి ఆర్టిసి ప్రత్యేక బస్సులు వరంగల్ I డిపో మేనేజర్ పి. అర్పిత

*ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ 1 డిపో నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయానికి మరియు రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది అని డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. తేదీ 15 ఫిబ్రవరి , ఆది వారం ఉదయం నుండి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు హన్మకొండ బస్ స్టేషన్ నుండి పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం కి కలదు.



అలాగే రామప్ప దేవాలయమునకు ములుగు నుండి ప్రత్యేక బస్సులు ప్రతి 30 నిమిషములకు నడపబడును అని వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రత్యేక సేవల గురించి వివరాలు అందిస్తూ, డిపో మేనేజర్ శ్రీమతి పుప్పాల అర్పిత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రయాణాన్ని సులభతరం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఒక ప్రకటన తెలియజేశారు

# శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబవుతున్న కోటగుళ్లు

**-నేటి నుండి 17 వరకు మహ శివరాత్రి ఉత్సవాలు**

**-జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు..**

**-భారీ ఏర్పాట్లు చేస్తున్న కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ**

**-శివ కళ్యాణ మహోత్సవానికి హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు మహాశివరాత్రి శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబవుతుంది. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా శివరాత్రి మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తుంది.

**-మహాశివరాత్రికి మూడు రోజుల ఉత్సవాలు..**

శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 15 ఆదివారం



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు గంగాధర్, నాగరాజులు పూజా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. 15 రాత్రి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎనిమిది గంటలకు శివ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు అట్లూరి వెంకటలక్ష్మి శ్రీ నరసింహారావు పావన రాజ్యలక్ష్మి శ్రీ దంపతులు నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. ఇదే రోజు జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. తెల్లవారు 16 ఉదయం




స్వామివారికి మహా అన్నపూజ కార్యక్రమం జరగనుంది, అదేవిధంగా 17 మంగళవారం సాయంత్రం పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు జరుగుతుంది.

**-హాజరుకానున్న ప్రముఖులు..**

శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.



అదేవిధంగా ఆలయ పోషకులు నిజామాబాద్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతులు, లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలిత దేవి దంపతులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మీ శ్రీ దంపతులు, గంగాధర తహసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు శివ కళ్యాణ మహోత్సవానికి హాజరు కానున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

యూనివర్సిటీ మహిళా కళాశాల, సుబేదారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 14నుండి 20 వరకు నిర్వహించబడుతున్న శీతాకాల 7రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సౌజన్య అధ్యక్షతన శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కే.యు., విద్యార్థినులను ఉద్దేశించి సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వాలంటీర్లు గ్రామంలో సాధ్యమైనంత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆకాంక్షించారు. గ్రామ సేవ ద్వారా సామాజిక బాధ్యత, పరస్పర సహకారం, మానవీయ విలువలను ఆచరణలో నేర్చుకునే అపూర్వ అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న డా.అనితరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, సామాజిక చైతన్యం మరియు సేవాతత్వంపై విశదీకరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. బి.ఎస్.ఎల్. సౌజన్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలు యువతలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ మరియు సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మండల విద్యాధికారి డా.బి.రమదాన్, ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. కవిత, గ్రామ సర్పంచ్ జి. బాలస్వామి, అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ బి. రమేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం వాలంటీర్లు సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచి "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.



## వేయి స్తంభాల గుడిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

ఫిబ్రవరి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



మహాశివరాత్రి వేడుకల సందర్భంగా వరంగల్‌లోని ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి (వెయ్యి స్తంభాల ఆలయం) లో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి శ్రీ రుద్రేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె డా. శ్రీగోదా విష్ణురెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు హాజరయ్యారు.




# మానుకోట మున్సిపాలిటి పీఠం అధికార పార్టీదే..?

**-కాంగ్రెస్ వైపు మొగ్గిన ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు..!**

**-మ్యాజిక్ ఫిగర్ 19 చేరుకున్న కాంగ్రెస్ పార్టీ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చైర్మన్ పీఠంపై అధికార పార్టీ కన్నేసిందా అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తుంది. మహబూబాబాద్ మున్సిపాలిటిలో 36వార్డులకు గాను కాంగ్రెస్‌కు-13 రాగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపియం పార్టీ ముగ్గురు అభ్యర్థులను గెల్చుకోవడంతో కాంగ్రెస్ బలం 16కు చేరుకుంది. ఈ క్రమంలో స్వతంత్ర్య అభ్యర్థులు ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు సమాచారం రావడంతో కాంగ్రెస్ బలం 19మ్యాజిక్ ఫిగర్ చేరుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి మహబూబాబాద్ మున్సిపాలిటి పీఠం దక్కనున్నట్లు సమాచారం. మానుకోట మున్సిపాలిటి పీఠం ఎస్టీ జనరల్‌గా రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బాలచౌహన్ ఓటమి పాలవడంతో చైర్మన్ పీఠంపై ఎస్టీ వర్గంలోని అందరి కన్ను పడింది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ చతురతను ప్రదర్శించి గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులను తమకు అనుకూలంగా మల్చుకోవడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీని వరించనుందని సమాచారం.



దీంతో చైర్మన్ పీఠం ఏ అభ్యర్థిని వరిస్తుందో తెలియాలంటే ప్రమాణస్వీకారం తేదీ ఈ నెల 16 వరకు వేచి చూడాల్సిందే.

**-స్వతంత్ర్య అభ్యర్థులకు పెరిగిన డిమాండ్:**

ఇటీవల వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో స్వతంత్ర్యంగా గెలుపొందిన ఐదుగురు అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. మున్సిపాలిటిలో స్వతంత్ర్య అభ్యర్థులుగా గెలిచిన ముగ్గురు అభ్యర్థులు 28వ వార్డు అభ్యర్థి బోళ్ల రాజు, 30వ వార్డు లావణ్యచరణ్, 13వ వార్డు అభ్యర్థి కాటా భాస్కర్‌లకు అనుకూలంగా పార్టీ తగిన హామిలు ఇచ్చి వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నట్లు సమాచారం.

### కంప్యూటర్ సైన్స్ విభాగం

# పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రమేష్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల పదవి కాలం పూర్తికావటంతో ఈ ఖాళి ఏర్పడింది. పలువురు



బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ డి.రమేష్‌ను అభినందించారు.